నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com



శ్రీరామనవమి పురస్కరించుకొని ఎస్.పి రోడ్డులోని శ్రీ వీర హనుమాన్ దేవాలయంలో రామ్ గోపాల్‌పేట్ డివిజన్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవతెలంగాణ-బేగంపేట

దేవాలయ కల్యాణ కట్టల్లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

రాష్ట్రంలోని వివిధ దేవాలయాల కల్యాణ కట్టల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయా లని తెలంగాణ రాష్ట్ర నాయీబ్రాహ్మణ సమైక్య సంక్షేమ సేవా సంఘం (కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం) నాయకులు కె . సతీష్ అన్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఉన్న ఆయా దేవాలయ పాలక మండలిలో నాయి బ్రాహ్మణులకు సభ్యులు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తలనీలాల టెండర్లలో నాయి బ్రాహ్మణులకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. వేములవాడ, కొండగట్టు,యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి కల్యాణ కట్టల్లో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులు ,మహిళల ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. దేవాలయాల్లో ఉన్న కల్యాణ కట్టల్లో ఖాళీగా ఉన్న నాయి బ్రాహ్మణ పోస్టులను భర్తీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, కమిషనర్‌ను కోరారు. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ కార్పొరే షన్‌గా మార్చి పాలకమండలి నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు'

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో దళిత బహుజన పార్టీ తరపున రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయుటకు కరీంనగర్ ఎంపీ నియోజక వర్గం నుండి మాతంగి హనుమయ్య, నిజామాబాద్ ఎంపీ నియోజక వర్గం నుండి గోలి నరేష్ లను అభ్యర్థులుగా ప్రకటించి పార్టీ బీ ఫామ్ లను వడ్లమూరి కృష్ణ స్వరూప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోపిడీ కుల పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు దళిత బహుజన రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఈ మనువాద దోపిడీ మాఫియా పార్టీలను ఓడించకపోతే దళిత జాతులకు ఇక భవిష్యత్తు ఉండదని, సామాజిక బానిసత్వం తప్పద న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్.రాజు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

'అధ్యాపకురాలు స్రవంతికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించిన టీఎస్ టీసీఈఏ'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కేపీఆర్ఐటీ కళాశాల, సీఎస్ఈ డిపార్టు మెంట్‌కు చెందిన అధ్యాపకురాలు స్రవంతికి టీఎస్ టీసీఈఏ అధ్యక్షులు అయినేని సంతోష్ కుమార్ లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో స్రవంతి భర్త శ్రీకాంత్‌కు బుధవారం అపెక్స్ ఆసుపత్రిలో అందజేశారు. ఈ సందర్భంగా తన తోటి అధ్యాపకురాలికి అందించిన ఆర్థిక సహాయానికిగానూ సంతోష్ కుమార్ కు భార్యాభర్తలు ఇద్దరు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలి'



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ యువ నాయకుడు ఆశిష్ కుమార్ యాదవ్ కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ గెలుపునకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు.

ఇండియా కూటమి విజయం తథ్యం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నర్సింహా



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం తథ్యమని, యువత, విద్యార్థులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు లేదని, బీజేపీ అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఈ.టి.నర్సింహా పిలుపునిచ్చారు.బుధవారం హిమాయత్ నగర్‌లోని ఎన్.సత్యనారాయణరెడ్డి భవన్ లో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర జనరల్ కౌన్సిల్ నిర్వహించిన సమావేశంలో 'ప్రస్తుత రాజకీయాలు' అనే అంశంపై ఈ.టి.నర్సింహా మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఓట్ల కోసం బీజేపీ మతోన్మాద ఆటను తీవ్రతరం చేస్తోందని, మత విద్వేషాలు రెచ్చగొట్టి మూడవ సారి అధికారంలోకి వచ్చేందుకు పావులు కదుపుతోందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లిస్తే రాజ్యాంగాన్ని హిందువులకు అనుకూలంగా మార్చేస్తాం అంటూ మతాల మధ్య చిచ్చురేపే ప్రకటనలను బీజేపీ నాయకులు ఇస్తున్నారని ధ్వజమెత్తారు.హిందువుల ఓట్లను కొల్లగొట్టేందుకు రాజకీయాలను అంటకడు తోందన్నారు. మే నెలలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బీజేపీ దేశ విచ్ఛిన్నకర విధానాలను ఓటర్లపై రుద్ది మళ్ళీ అధికారాన్ని పొందాలని కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మోడీ గత 10 ఏళ్ల కాలంలో దేశంలో ఎలాంటి మార్పులు రాలేదని, కేవలం మతోన్మాదం, కార్పొరేట్ శక్తుల అంశాల పైనే దృష్టి సారించారన్నారు. పౌర హక్కులను కాలరాస్తూ సీబీఐ, ఈడీలను రాజకీయాలను స్వప్రయోజనాల కోసం వాడుకుంటున్న బీజేపీకి వ్యతిరేకంగా యువత పోరాడాలని, ఫెడరలిజం స్ఫూర్తిని దెబ్బ తిస్తున్న దళిత, మైనారిటీ, ఆదివాసీ, మహిళా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న మోడీ, షాలను ఓడించాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వలీ ఉల్లా ఖాద్రీ, ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్ర, వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, ఆఫీస్ బేరర్స్ సత్య ప్రసాద్, యుగంధర్, బిజ్జ శ్రీనివాసులు, పేరబోయిన మహేందర్, సమితి సభ్యులు స్వప్న, షేక్ మహమూద్, మొగిలి లక్ష్మణ్, ఎల్లంకి మహేష్, చిలకరాజు శ్రీను, మార్కపూరి సూర్య మానస్ కుమార్, నాయీమ్, చిరంజీవి, మజీద్, అనిల్, కళ్యాణ్, సుశాంత్, వెంకన్న, శోభన్, రమేష్, శేఖర్, రాధ, రవికుమార్, మస్కు సుధీర్, రాజ్ కుమార్, ఆంజనేయులుతో పాటు 40 మంది జిల్లా సమితి సభ్యులు పాల్గొన్నారు.

నామినేషన్లకు వేళాయే

- నేటి నుంచి నామినేషన్లు
- ఈనెల 29 వరకు కొనసాగనున్న ప్రక్రియ
- గ్రేటర్‌వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ గ్రేటర్ హైదరాబాద్‌లో గురువారం ప్రారంభం కానుంది. ఇందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను సంబంధిత అధికారులు ఇప్పటికే పూర్తి చేశారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవచ్చు. సెలవు రోజులు మినహా ప్రతి రోజూ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలుకు కావాల్సిన నామినేషన్ ఫారం-2ఏను రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి ఉచితంగా పొందొచ్చు. దాఖలైన నామినేషన్లను ఈ నెల 26న పరిశీలించనున్నారు. 29న ఉపసంహరణకు గడువు ఉంటుంది. ఇదిలావుంటే రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరం వరకు మూడు వాహనాలనే అనుమతించనున్నారు. ఇతరులెవరూ లోనికి వెళ్లకుండా ఆయా కార్యాలయాల వద్ద పోలీసులు బారికేడ్లు, వంద మీటర్ల దూరాన్ని తెలిపేలా సూచికలు ఏర్పాటు చేశారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు నలుగురు మద్దతుదారులను మాత్రమే కార్యాలయంలోకి అనుమతిస్తారు. వందమీటర్ల దూరం నుంచి ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీ బందోబస్తు నిర్వహించనున్నారు. ఇదిలావుంటే హైదరాబాద్ పార్లమెంట్ స్థానానికి హైదరాబాద్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్వీకరిస్తారు. సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానానికి సికింద్రాబాద్ జోనల్ కార్యాలయంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ స్వీకరిస్తారు. కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి రిటర్నింగ్ అధికారిగా బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్(సీఈవో) డి. మధుకర్ నాయక్ స్వీకరించనున్నారు.

అభ్యర్థులకు ముఖ్యమైన సూచనలు

- ఒక్కో అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయొచ్చు.
- అభ్యర్థి వెంట మరో నలుగురిని మాత్రమేలోనికి అనుమతించనున్నారు.
- జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే నియోజక వర్గంలోని ఎవరైనా ఒక ఓటరు నామినేషను ప్రతిపాదిస్తే సరిపోతుంది.
- రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే వారికి, స్వతంత్ర అభ్యర్థులకు 10 మంది ఓటర్లు నామినేషను ప్రతిపాదించాల్సి ఉంటుంది.
- ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు వేరే లోక్‌సభ సెగ్మెంట్‌కు చెందినవారైన పక్షంలో తప్పనిసరి వారి అసెంబ్లీ సెగ్మెంట్ ఈఆర్ నుంచి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలి.
- రిజిస్టర్డ్, గుర్తింపు పొందిన పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్ ఫారంలోని పార్ట్-3లో 'సి' కాలం ఎదురుగా ఎన్నికల సంఘం నిర్దేశించిన గుర్తుల్లో ఏవైనా మూడు గుర్తులను ప్రాధాన్యతా క్రమంలో ఎంపిక చేస్తూ వివరాలు పొందుపర్చాలి.
- అభ్యర్థులు గరిష్టంగా రూ.95 లక్షల వరకు ఎన్నికల్లో ఖర్చు చేయొచ్చు. సంబంధిత బ్యాంకు అకౌంట్ లావాదేవీల ఆధారంగానే అభ్యర్థుల వ్యయాన్ని లెక్కించడం జరుగుతుంది.
- గడిచిన పదేండ్లలో ఎవరైనా అభ్యర్థులు ప్రభుత్వ క్వార్టర్లలో ఉన్నట్టయితే, వాటర్, కరెంటు బిల్లులు వంటివి బకాయిలు లేవని నిరంభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) జతపర్చాలి.
- అభ్యర్థులు ఏవైనా క్రిమినల్ కేసులుంటే నామినేషన్ పత్రంలోని పార్ట్-3ఏలో వాటి వివరాలను తప్పనిసరిగా పొందుపర్చాల్సి ఉంటుంది.
- కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీల వంటివి ముంద్రించే విషయంలో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 127 – ఏ సూచనలు పాటించాలి.
- ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలి.
- ప్రచార కార్యక్రమాలు, సభలు, సమావేశాలకు 48గంటల ముందు 'సువిధ' పోర్టల్‌లో దరఖాస్తు చేయాలి.

బీజేపీ మ్యానిఫెస్టోలో ఎన్వీరాన్మెంట్‌కు చోటు కల్పించకపోవడం హాస్యాస్పదం

- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్ మెంట్ కౌన్సిల్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

చాటడంతా మ్యానిఫెస్టో ప్రకటించిన బీజేపీకి 'ఎన్విరాన్మెంట్ పరిరక్షణకు' చోటు కల్పించకపోవడం హాస్యాస్పదంగా ఉందని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ ఎద్దేవా చేసింది. నిత్యం స్వచ్ఛ భారత్ అంటూ మాటలు గుప్పించే బీజేపీ జాతీయ నాయకత్వం ఎన్నికల వేళ ఆ విషయాన్ని మర్చిపోవడం అత్యంత బాధాకరమని కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.సీ.హెచ్.రంగయ్య జాతీయ సలహాదారులు డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీజేపీ నాయకత్వం గ్రీన్ కార్పొరేషన్ ఏర్పాటుకు మ్యానిఫెస్టోలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. బీజేపీ పార్టీ పలు పత్రికలు, మీడియాల్లో విడుదల చేసిన మ్యానిఫెస్టో ప్రకటనల్లో పర్యావరణం పరిరక్షణ ఊసే లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. బీజేపీ మ్యానిఫెస్టోతో అనేక మంది పర్యావరణ వాదులు, పర్యావరణ అభిలాషులు తీవ్ర ఆవేదన చెందినట్లు వారు పేర్కొన్నారు. పర్యావరణం అంటే సమస్త మానవాళి మనుగడకు సంబంధించిన అంశమన్నారు. అలాంటి గొప్ప సమస్య పరిష్కారానికి పార్టీ విధానం వెల్లడించకుండా మ్యానిఫెస్టో రూపొందించడం చూస్తుంటే ఓట్ల ఉద్దేశ్యం తప్ప సామాజిక బాధ్యత కనిపించడం లేదని విమర్శించారు. గత పదేళ్ల నుంచి స్వచ్ఛత గురించి మాట్లాడుతున్న ఆ పార్టీకి పర్యావరణంపై ఏపాటి బాధ్యత ఉందో తేటతెల్లమైందని, ఈ రకమైన ఉదాసీనత తగదని హితవు పలికారు.ఇప్పటికైనా బీజేపీ తన మ్యానిఫెస్టోలో పర్యావరణానికి బడ్జెట్ లో పది శాతం నిధుల హామీతో 'గ్రీన్ కార్పొరేషన్' ఏర్పాటుకు సానుకూలతను ఇస్తూ మ్యానిఫెస్టో పునరుద్ధరించి ప్రచారంలో పెట్టాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థిని అదృశ్యం..



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఓ విద్యార్థిని అదృశ్యమైన సంఘటన మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్‌హాట్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ మహబూబ్ కుమార్తె ప్రవీణ్ ఖతున్(15) విద్యార్థిని. ఈ నెల 16న స్కూల్ నుండి ఇంటికి వచ్చిన అమ్మాయి మధ్యాహ్నం 2 గంటలకు ఇంట్లో నుండి బయటకు వెళ్ళింది. సాయంత్రం ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబీకులు స్థానికంగా, స్నేహితుల, బంధుమిత్రులతో వాకాబు చేసిన ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

స్నేహితురాలి సోదరుడే కదా అని మాట్లాడితే వేధింపులకు గురిచేశాడు

- నిందితుడిని అరెస్టుచేసిన షీ బృందాలు
- ఆరు రోజుల జైలు, జరిమానా

నవతెలంగాణ-సిటీబ్యూరో

తన స్నేహితురాలి సోదరుడే కదా అని మాట్లాడితే వేధింపులకు గురిచేసిన నిందితుడిని షీ బృందాలు అరెస్టు చేశాయి. బుధవారం డీసీపీ డీ.కవిత తెలిపిన వివరాల మేరకు నగరానికి చెందిన ఓ అమ్మాయికి ఓ స్నేహితురాలుంది. స్నేహితురాలిని కలిసే సమయంలో ఆమె (స్నేహితురాలికి వరసకు సోదరుడు) సోదరు కూడా బాధితురాలిని కలిసేవాడు. ఇలా ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. కొద్దిరోజుల తర్వాత తాను ప్రేమిస్తున్నానని, పెండ్లీచేసుకుంటానని బాధితురాలిని నమ్మించాడు. మంచివాడిగా నటించిన నిందితుడు ఆమె వ్యక్తిగత సమాచారం, ఫోటోలను సేకరించాడు. ఇదిలావుండగా నిందితునికి అప్పటికే పెండ్లయిందని, ఇద్దరు పిల్లలున్నారని తెలుసుకున్న బాధితురాలు అతన్ని దూరం పెట్టింది. దాంతో ఆమెపై కక్ష పెంచుకున్న నిందితుడు ఆమెను బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడు. తాను చెప్పినట్టు వినకుంటే ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్‌మీడియాలో పెడ్తానని, బంధువులకు, స్నేహితులకు సైతం షేర్ చేస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నాడు. రోజురోజుకు వేధింపులు అధికం కావడంతో బాధితురాలు విషయాన్ని ఇంట్లో చెప్పింది. కుటుంబసభ్యులు షీ బృందాలను ఆశ్రయించడంతో అన్నికోణాలో విచారించిన షీ బృందాలు నిందితుడిని అరెస్టు చేసి నాంపల్లికోర్టులో హాజరుపర్చారు. నిందితుడికి న్యాయమూర్తి ఆరు రోజులపాటు జైలు శిక్షతోపాటు రూ.200 జరిమానా విధించారు.

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం



అంబర్‌పేటలో..



చై నెంబర్ చౌరస్తాలో..



బాగ్ అంబర్‌పేటలో..



ముషీరాబాద్‌లో..

నవతెలంగాణ-అంబర్‌పేట

ఎంసీహెచ్ కాలనీలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్, ఆలయ కమిటీ చైర్మెన్ రంగు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, ఎర్రబోలు నరసింహారెడ్డి, అడ్వకేట్ మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, రంగు సతీష్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఛై నెంబర్ చౌరస్తాలో..

సిక్స్ నెంబర్ చౌరస్తాలో రామాలయం ఆలయంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాగ్ అంబర్‌పేటలో..

బాగ్ అంబర్‌పేట డివిజన్ పరిధిలోని కృష్ణ భారతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీరామ నవమి వేడుకల్లో పాలొన్న మైసమ్మ ఆలయ కమిటీ చైర్మెన్ కోట్ల శివకుమార్, మాధవి, విజయ్, శృతి, డా.రవి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రేమనగర్‌లో..

అంబర్‌పేట డివిజన్‌లోని ప్రేమనగర్ శ్రీ వీర అభయాంజనేయ స్వామి వారి దేవాలయంలో బుధవారం శ్రీరామనవమి వేడుకలు కనుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వ భారతి యూత్ అసోసియేషన్ వారి ఆహ్వాన మేరకు సీతారాముల కల్యాణ మహోత్సవానికి బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగాపుత్ర పాల్గొని భక్తులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాజశేఖర్ గంగపుత్ర మాట్లాడుతూ ప్రజలందరికీ సీతారాముల వారి అనుగ్రహం ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పురోహితులు ఆచార్య ఆత్రేయ, పవన్ కుమార్, సాగర్, మహేష్, సురేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రోహిన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, శంభుల శ్రీకాంత్ గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు శంభుల ఉషాశ్రీ, నాయకులు రాంపల్లి ప్రభు లింగం, భగవాన్, సుధాకర్, కోటం అనిల్ కుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు

విజయ్ పాల్ ఆధ్వర్యంలో..

శ్రీరామ నవమి పండుగను పురస్కరించుకొని అఖండ భారత్ సేన అధ్యక్షుడు విజయ్ పాల్ ఆధ్వర్యంలో శ్రీ రామ కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాముల వారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సాయంత్రం 250 మంది యజ్ఞ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ యాత్రను ఇసామిష్ బజార్ నుండి ప్రారంభమై చెప్పుల్ బజార్, లింగంపల్లిచౌరస్తా, కాచిగుడా చౌరస్తా గుండా ఆర్య సమాజం సుల్తాన్ బజార్ చేరుకుంది. కార్యక్రమంలో అధ్యక్షులు ధరం పాల్ సత్య పాల్,విజయ్ పాల్, అశ్విన్ యాదవ్, అజయ్ పాల్, యష్ పాల్, అభినవ్ మిత్ర తదితరులు పాల్గొన్నారు.

బోనం వీరబాబు ఆధ్వర్యంలో

శ్రీరామనవమి పురస్కరించుకొని బోనం వీరబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పానుకం కార్యక్రమంలో పాల్గొన్న సీఐ అశోక్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో..

సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. రాముల వారి కళ్యాణానికి తెలంగాణ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి. ఆంజనేయులు హాజరై స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు దేవాలయలలో శ్రీరామనవమి సందర్భంగా సీతారామ కల్యాణం ఉత్సవంలో పాల్గొన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నగేష్ ముదిరాజ్. భిక్షపతి, ఉదయ, రాజు, పండరి, శ్రీహరి పాల్గొన్నారు.

ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో జరిగిన సీతారాముల కల్యాణంలో రామ్ నగర్ మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి, నేత శ్రీనివాస్, రేషన్ మల్లేష్, సిరిగిరి శ్యామ్, రజనీకాంత్, కిరణ్ తదితరులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దోమలగూడలో..

ముషీరాబాద్ నియోజకవర్గం కవాడిగూడ డివిజన్ దోమలగూడలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం.దేవనాథం, ఆలయ కమిటీ మాజీ చైర్మెన్ గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్, బీఆంఎస్ పార్టీ నాయకులు ముఠా జైసింహా, సాయిక్రిష్ణ, ఆలయ అర్చకులు మహేందర్ పంతులు, కమిటీ సభ్యులు కెఆర్‌కె. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను ఆలయ మాజీ చైర్మెన్ గొల్లగడ్డ రాజశేఖర్ గౌడ్ జ్ఞాపికను అందచేసి ఘనంగా సన్మానించారు.

సుల్తాన్‌బజార్‌లో..

సీతారామాలయం కల్యాణ మండపం ట్రస్ట్ ఆధ్వర్యంలో చాదర్‌ఘాట్ సీతారామాలయలో బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా సీతారామ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి సీతారాముల వారిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీతారామాలయ ట్రస్ట్ ప్రతినిధులు విజయ్ సాయి, సంతోష్, ముత్యాల గోవింద రాజు, రిటైర్డ్ ప్రొఫెసర్ బాగయ్య, పయ్యావుల కిషన్, పయ్యావుల రాజేందర్ సాయి బాబా, ప్రతాప్, ఎం ప్రేమ్ కుమార్, శివకుమార్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

ధూల్‌పేట్‌లో..

శ్రీ రామ నవమి సందర్భంగా గౌలిపురా ఛాత్రినాకలోని చారిత్రిక శ్రీ కోదండరామ స్వామి దేవాలయంలో శ్రీ సీతారామ కల్యాణం ఆలయ ధర్మకర్తలు కొంపల్లి భరద్వాజ్, కొంపల్లి నవీన్ కుమార్, కొంపల్లి విజయా ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేత ఎస్.పి క్రాంతి కుమార్‌తో పాటు పెద్ద ఎత్తున భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.



ప్రేమ్‌నగర్‌లో..



సుల్తాన్‌బజార్‌లో..



గౌలిపురాలో..



అంబర్‌పేటలో..



దోమలగూడలో..



ముషీరాబాద్‌లో..



అంబర్‌పేటలో..



అంబర్‌పేటలో..

2
నవతెలంగాణ
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com

హెరిటేజ్ వాక్‌ను విజయవంతం చేయండి

- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ హెరిటేజ్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 18న(నేడు) జరుగు హెరిటేజ్ వాక్‌ను విజయవంతం చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఒక ప్రకటనలో కోరారు. 18న ఉదయం 7 గంటలకు దారూల్ షిఫా నుంచి వాక్ ప్రారంభమై సాలర్ జంగ్ మ్యూజియం మీదుగా ఉస్మానియా ఆస్పత్రి వద్ద ముగిస్తుందని తెలిపారు. అక్కడ తాగు నీరు షామియానా అన్ని ఏర్పాట్లు చేయాలని ఖైరతాబాద్, చార్మినార్ జోనల్ కమిషనర్‌లకు ఆదేశాలు జారీ చేశారు. ఈ హెరిటేజ్ వాక్‌ను రాష్ట్ర మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసక్తి గల వారందరూ పాల్గొని హెరిటేజ్ వాక్‌ను విజయ వంతం చేయాలని కమిషనర్ కోరారు.

యూపీఎస్సీ ఫలితాల్లో ఓయూ విద్యార్థుల హవా..

నవతెలంగాణ-ఓయూ





సివిల్ సర్వీస్ ఫలితాల్లో ఉస్మానియా విశ్వవిద్యాలయం సత్తా చాటారు. యూనివర్సిటీ నుంచి ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. దీనితో వారిని పలువురు ప్రొఫెసర్స్ ,ఉద్యోగులు ,విద్యార్థులు అభినందించారు. ఓయూ ఆర్ట్స్ కళాశాల లో పొలిటికల్ సైన్సు విభాగం లో పీజీ చదువుతున్న నరేంద్ర పడల 545 ర్యాంక్ సాధించారు. ఇక ఓయూ ఇంజనీరింగ్ కళాశాలలో బీఈ సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి మెరుగు కౌశిక్ ఆల్ ఇండియా స్థాయి లో 82వ స్థానం సాధించారు. వీరిని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.అర్జున్ రావు కుతాడి, విభాగం హెడ్ డా.ఆర్.చంద్రు నాయక్, డైరెక్టర్ డా.చెలమల్ల వెంకటేశ్వర్లు , ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రో.పైడిమర్రి. చంద్రశేఖర్ ,సివిల్ ఇంజినీరింగ్ హెడ్ ప్రో. రాజశేఖర్ లు అభినందించారు. వీరికి త్వరలోనే ఇటు కళాశాలల, విభాగాల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం చేయనున్నారు.



ధర్మ మార్గంలో ముందుకెళ్దాం

- డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి

నవతెలంగాణ-ఓయూ

శ్రీరాముడి జీవితం నుంచి నేర్చుకోవాల్సిన విలువైన పాఠాలను నేర్చుకుంటూ. సమాజంలో ధర్మ మార్గంలో ముందుకెళ్దామని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి అన్నారు. తార్నాక డివిజన్ లోని హనుమాన్ నగర్, లాలాపేట్, కీంతీ కాలనీ, శ్రీపురి, ఆయా కాలనీల్లో వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలకు వారు హాజరై అపురూప దృశ్యాలని తిలకించి, ప్రజలంతా పాడిపంటలతో, అష్టఐశ్వర్యాలతో, సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ ప్రత్యేకమైన శ్రీరామనవమి రోజున ఆ శ్రీరాముని అనుగ్రహంతో మీ జీవితంలో కొత్త వెలుగు నిండాలని, అన్నింటి పరంగా వస్తున్న సమస్యలు తొలగిపోవాలని కోరుకున్నట్టు తెలిపారు. పుణ్య దంపతులైన సీతారాముల శుభాశీస్సులతో మనందరి మనసులు ఎప్పుడూ ప్రేమ, కరుణ లతో నిండి, మంచి నడవడికలతో సమాజ శ్రేయస్సు కోసం ప్రతీ ఒక్కరూ ఆదర్శ ప్రాయంగా నిలవాలన్నారు. ప్రజలందరికి శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు.

గురుకుల విద్యార్థి మరణం ప్రభుత్వం చేసిన హత్యే..

- బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు

నవతెలంగాణ-ఓయూ



భువనగిరి గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగి దళిత విద్యార్థి ప్రశాంత్ మరణించడం నిజంగా యావత్తు తెలంగాణ సిగ్గుపడాల్సిన విషయ మని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక గురు కుల పాఠశాల విద్యార్థులు వారానికి ఒక్కొక్కరుగా మరణిస్తున్నారని తెలిపారు. ఒకవైపు ఆత్మహత్యలు,ఫుడ్ పాయిజనింగ్ ,పాముకాట్లు అంటూ కారణాలు చెబుతున్నా ఇవి ప్రభుత్వ అసమర్థ ,నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. ప్రభు త్వం ఎంతసేపు ఓట్లు,సీట్లు,తిట్లు పొత్తులు, ఎత్తులు, కేసులు, సూటుకేసులు ,పార్టీ ఫిరాయింపుల గురించి ధ్యాస తప్ప విద్యార్థులు గురించి ఆలోచనే లేదని మండిపడ్డారు. ఇంతవరకు తెలంగాణలో విద్యా శాఖ మంత్రిని కానీ సంక్షేమ శాఖ మంత్రిని కూడా నియమించకపోవడం నిజం కాదా? అని ప్రశ్నించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా కేసీఆర్ ప్రభుత్వం వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులపై కక్ష గట్టినట్లు ప్రవర్తిస్తున్నదన్నారు. ఇకనైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి,మొరటు రాజకీయాలు పక్కన పెట్టి చనిపోయిన విద్యార్థుల కుటుంబానికి తక్షణమే రూ. 25లక్షలు ఇచ్చి ఆదుకోవాలని, అలాగే ఇటువంటి ఘటనలు ఎక్కడా జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు.



మాదిగలకు సీట్లు కేటాయించకపోవడం బాధాకరం

- మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించకపోవడం అత్యంత బాధాకరమని.. ఇది తన రాజకీయ జీవితంలో తాను చూసిన విచిత్రమైన సంఘటన అని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు అన్నారు. సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతిని ఓయు ఆర్ట్స్ కాలేజ్ న్యూ సెమినార్ హాల్లో రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ సభాధ్యక్షతన నిర్వహించారు. మాదిగల వాటా కోసం మాట - సామాజిక తెలంగాణ సాధన కోసం అనే అంశం మీద నిర్వహించిన సభలో ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, ప్రొఫెసర్ కాసిం, రామిల్ల రాధిక, సురేందర్ మాదిగ బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ మాదిగలు అత్యంత శక్తివంతంగా ఉన్న రాష్ట్రంలో వారికి ఎంపీ టికెట్ కేటాయించకపోవడంతో రాజకీయ భవిష్యత్తుకు ప్రశ్నార్థకంగా అంతరించిపోయే విధంగా ఉందన్నారు. కనుక మాదిగల ఆగ్రహానికి కాంగ్రెస్ గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తాము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాము కానీ మాదిగల నుంచి వచ్చే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రజల్లో తిరగలేక పోతున్నామని ఇప్పటికైనా సమయం ఉంది గనుక పార్టీ నాయకత్వం పునరాలోచించి తగిన ప్రాతినిధ్యం కల్పించే విధంగా మాదిగ జనాభాకు అనుగుణంగా సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రొఫెసర్ కాసిం మాట్లాడుతూ తెలంగాణలో సామాజిక న్యాయం దండోరా ఉద్యమంతో మొదలై మాదిగ ఉద్యమం మిగతా అణగారిన వర్గాలకు తోడుగా నిలిచి ప్రస్తుతం తన భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేస్తుందని, పాలకులకు మాదిగ సమాజం అంటే భయం పట్టుకుందన్నారు. మాదిగ రక్తంలోనే ఎదిరించే గుణం పాలకులను ఎదిరిస్తూ అణగారిన వర్గాలకు అండగా నిలిచే గుణం ఉందన్నారు. అట్టి మాదిగలను ప్రభుత్వాలు అణచివేస్తున్నాయని తద్వారా సామాజిక న్యాయం కొరవడుతుందని పేర్కొన్నారు. వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ తన రాజకీయ జీవితం దండోరా ఉద్యమంతో మొదలై రెండుసార్లు రికార్డు స్థాయిలో ఎంపీగా గెలవడానికి మాదిగ ఓటు బ్యాంకు వరంగల్ కేంద్రంగా అత్యధికంగా ఉండటమే కారణంగా చెప్పారు రమిళ్ళ రాధిక మాట్లాడుతూ. ధన ప్రవాహంతో కూడుకున్న రాజకీయాలకు పెద్దపీట వేస్తూ ఉద్యమకారులకు ప్రజల కోసం గ్రౌండ్ లెవెల్‌లో పనిచేసే తమ లాంటి నాయకులకు ముఖ్యంగా మాదిగ ఆడబిడ్డనైన తనకు అనేక పోరాటాల ద్వారా సమాజం గుర్తించినప్పటికీ ధన ప్రవాహం ముందు తన పోరాటానికి విలువ లేకుండా పోయింది కాబట్టి తగ్గిన ప్రాధాన్యత ఇస్తూ,ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ మాదిగ, బి నాగేశ్వరరావు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల విద్యార్థి నాయకులు లింగంపల్లి మనోజ్, సోమశేఖర్ మాదిగ , పాల్వాయి నగేష్, కంచర్ల బద్రి, కొమ్ము శేఖర్ చాగంటి రాజేష్ సుమంత్ ఉదయ్, బోనాల నగేష్ ,బొర్రా శాంతి కుమార్ దర్శనం జాన్, అందే కృష్ణ నవీన్ రాజ్, జోగు నరేందర్,అంజి,మంద రాజు మరియు స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

టెక్నోస్మానియాకు సన్నాహకంగా 3కే రన్







- అబ్బురపరిచిన బైక్ స్టంట్స్
- నృత్యాలతో విద్యార్థుల ఫ్లాష్ మాబ్

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ లో గురువారం నుంచి మూడు రోజుల పాటు జరిగే జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ టెక్నోస్మానియ-2024 సందర్భంగా బుధవారం ఓయూ ఎన్‌సీసీ గేట్ నుంచి టెక్నాలజీ కాలేజ్ వరకు "ప్రతి నీటి చుక్కను పొదుపు గా వినియోగించుకుందాం" ..అనే నినాదం తో 3కే రన్ ను నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు నగదు బహుతులతో పాటు సర్టిఫికేట్లను కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. చింత సాయిలు, కన్వీనర్ ప్రో. ఎస్.శ్రీను నాయక్ అందజేశారు.విద్యార్థులు ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో, హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఎలా ఉందో వివరించారు. నీటిని వధా చేయకుండా అవసరం అయిన మేరకే వినియోగించు కోవాలన్నారు..

అబ్బుర పరిచిన బైక్ స్టంట్స్

టెక్నాలజీ కళాశాల ఆవరణలో ప్రొఫెషనల్ బైక్ స్టంటర్స్‌తో బైక్ స్టంట్స్ నిర్వహించారు. ఈ బైక్ స్టంట్స్ ఆద్యంతం అలరించాయి. విన్యాసాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ఓయూ రేణుక ఎల్లమ్మ టెంపుల్ వద్ద "ఫ్లాష్ మాబ్ " నిర్వహించారు. ఫ్లాష్ మాబ్ లో విద్యార్థిని విద్యార్థుల నృత్యాలు ప్రేక్షకులను, బాటసారులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక రంగోలి,పెయింటింగ్, మెహందీ పోటీలు నిర్వహించారు. వీటిలో విద్యార్థినిలు పోటా పోటీగా పాల్గొని తమ సజనాత్మక ఆలోచనలు ప్రాణం పోశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ ప్రో. చింత సాయిలు, కన్వీనర్ ప్రో. ఎస్.శ్రీను నాయక్,వైస్ ప్రిన్సిపాల్ ప్రో. వి.రమేష్ కుమార్,ప్రో. వి.వి. బసవరావు,ప్రో. బి. రాజం ,ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్స్ డా. ఏ. పరశురాములు,డా. బి. పరమేశ్వర్లు, డా. సాదం ఐలయ్య డా. వి. భాస్కర్, డా. కె. శ్రీనివా సులు, డా.టి.వెంకటేశ్వర్లు, డా.సునిత పల్లేటి , డా.బి.నారాయణ, డా.ధీరజ్, డా.అర్జున్, డా.టి.అజిత్, డా.అభిలాష్, డా.ఎ.విజయ్ కాంత్, డా.రవీందర్, గోపి,స్టూడెంట్ కో ఆర్డినేటర్ లు శ్యామ్ సుందర్, మాధవి, ఆకాష్, పి.అఖిల, ముకేష్, జె. సాహిత్య,ఎం.సూరి దుర్గ, ఎం. అరవింద్, కళాశాల అధ్యాపకులు ,విద్యార్థులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు సిద్ధం

- నేటి నుంచి నామినేషన్ల దాఖలు
- రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ ఎస్సీ రిజర్వ్‌డ్ ఉప ఎన్నిక నామినేషన్లు గురువారం నుంచి ప్రారంభం కానున్నట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్ తెలిపారు. బుధవారం బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు అభ్యర్థులు ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకోవాలన్నారు.



బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంగళ్ రావు నగర్ డివిజన్, జవహర్ నగర్ లో బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్‌కు మద్దతుగా మంగళవారం రాత్రి ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎంతమంది వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడించాలని ప్రయత్నించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి డివిజన్‌లో తనకు అండగా ఉండి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ఓటర్లకు కతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పార్లమెంటు ఎన్నికల్లో పద్మారావు గౌడ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రతీ వీధిలో ఇంటింటికి వెళ్లి పద్మారావు గౌడ్, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఓటు వేయవలసిందిగా ప్రార్థించారు. కార్పొరేటర్ దేదీప్య రావు, యూసూఫ్ గూడా కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, బీఆర్ఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

సన్మాన కార్యక్రమంలో కనపడని నవీన్ యాదవ్

- ఫ్లెక్సీలలో కూడా కనపడని నవీన్ యాదవ్, శ్రీశైలం యాదవ్ ఫోటోలు
- జూబ్లీహిల్స్‌లో మూడు వర్గాలుగా విడిపోయిన కాంగ్రెస్..?



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మంగళవారం రాత్రి యూసఫ్ గూడా చెక్ పోస్ట్ లోని మహమూద్ ఫంక్షన్ హాల్‌లో రాజ్యసభ మెంబర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన అనిల్ కుమార్ యాదవ్ కు జూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని అన్ని డివిజన్ల కాంగ్రెస్ నాయకులు కలిసి భారీ గజమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమం పూర్తిగా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి దానం నాగేందర్ కూడా హాజరయ్యారు. అలాగే బోరబండ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, రహమత్ నగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ భవాని శంకర్ పాల్గొన్నారు. ఈ సన్మానం కార్యక్రమం నవీన్ యాదవ్ ఇంటికి అతి సమీపంలో జరిగింది. అయితే సన్మాన కార్యక్రమంలో నవీన్ యాదవ్, ఆయన తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్, నవీన్ యాదవ్ అనుచరులు ఎవరూ కనబడకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. కనీసం ఫ్లెక్సీలలో కూడా నవీన్ యాదవ్, చిన్న శ్రీశైలం యాదవ్ ఫోటోలు వేయకపోవడం గమనార్హం.

2018లో జూబ్లీహిల్స్ ఇండిపెండెంట్ కంటెస్టెడ్ ఎమ్మెల్యేగా పోటీ చేసిన నవీన్ యాదవ్ 2023 ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరారు. ఎన్నికల ముందు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకుల మధ్య విభేదాలు ఉన్నందున, నాయకులు సొంతగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నవీన్ యాదవ్ ఎంతో ఖర్చు పెట్టి కాంగ్రెస్ అభ్యర్థి అజారుద్దీన్‌ను గెలిపించాలని విశ్వప్రయత్నం చేశాడు. అయినప్పటికీ అజారుద్దీన్ ఓడిపోయాడు. అందుకు ప్రధాన కారణం పార్టీలు మారి కాంగ్రెస్‌లో చేరిన నాయకులను ఓటర్లు వ్యతిరేకించారని పలువురు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా ఎన్నికల అనంతరం కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నాయకుల మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి. అన్ని డివిజన్లలో 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఒక వర్గంగా, పార్టీలు మారి వచ్చిన వారు మరొక వర్గంగా ఇలా మూడు వర్గాలుగా విడిపోయినట్టు తెలిసింది. మంగళవారం జరిగిన అనిల్ కుమార్ సన్మాన సభ గురించి అనిల్ కుమార్ యాదవ్‌కు ఆయన కుటుంబ సభ్యులకు తెలియపరచలేదని సమాచారం. అనిల్ యాదవ్ ,నవీన్ యాదవ్ ఒకే సామాజిక వర్గానికి చెందిన వారైనప్పటికీ ఎందుకు పిలవలేదు అనే ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నమవుతోంది. నవీన్ యాదవ్ అండదండలు లేకుండా దానం నాగేందర్ ఎలా గెలుస్తాడని, ఎమ్మెల్యే ఎన్నికలప్పుడు జరిగిన నష్టమే పార్లమెంట్ ఎన్నికలలో కూడా జరుగుతుందని, కాంగ్రెస్ నాయకుల విభేదాలు ఇతర పార్టీ నాయకులకు మేలు చేస్తాయని పలువురు కాంగ్రెస్ నాయకులు చర్చించుకుంటున్నారు. అధిష్టానం వెంటనే చర్యలు తీసుకొని నాయకులను అందర్నీ కలుపుకొని పోవాలని, లేకుంటే భారీ నష్టం జరుగుతుందని కాంగ్రెస్ అభిమానులు, నాయకులు కోరుతున్నారు.

కార్మికుడి మృతికి సీఐటీయూ జోన్ కార్యదర్శి నివాళి



- బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-ఓయూ

లాలపేట్ లోని భవన నిర్మాణ కార్మికుడు, బీసీడబ్ల్యు(సీఐటీయూ) లాలపేట్ అడ్డా నాయకులు గోపాల్ గుండెపోటు తో మరణించిన విషయం తెలిసిందే. గోపాల్ మృతదేహానికి బుధవారం సీఐటీయూ జ సికింద్రబాద్ జోన్ కార్యదర్శి టి.మహేందర్ నేతృత్వంలో యూనియన్ నాయకులు పూలమాల వేసి నివాళ్లర్పించి బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులందరి దగ్గర నుంచి దహన సంస్కారాల ఖర్చుల కోసం రూ. 16500 వసూలు చేసి గోపాల్ భార్యకు అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లడుతూ గోపాల్ మేస్త్రి లాలపేట్ లేబర్ అడ్డమీద కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడన్నారు. పనిచేసుకుంటూ అడ్డమీది కూలీల కోసం యూనియన్‌లో కీలకంగా పనిచేసేవారని అన్నారు. ఏ కార్యక్రమం చేసినా చురుకుగా ఉండేవారని గుర్తు చేశారు. గోపాల్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులు చాలిచాలని రోజువారీ కూలితో జీవితం గడుపుతున్నారని,ఏదైనా ఇబ్బంది వస్తే ఆర్థికంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందని, దానికోసం లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు తీసుకోవాలని అన్నారు. దాని వలన ప్రభుత్వం నుంచి ఆర్థికంగా కుటుంబాలకు ఇబ్బంది లేకుండా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీడబ్ల్యు(సీఐటీయూ) యూనియన్ నాయకులు నర్సింహ,రహంతుల్లా,భాస్కర్,ఉపేందర్,ఏళ్ళగౌడ్,రాజుగౌడ్ ,విజయ్,కాసీం బాలు,మల్లేష్,ప్రసాద్,పార్వతి,వినోద, సుగ్గుణ,విజయ పాల్గొన్నారు.


డివైడర్లకు ట్రాఫిక్ కానిస్టేబుళ్ల మరమ్మతులు



తిరుమలగిరి ఆర్టీవో ఆఫీస్ వద్ద డివైడర్ సరిగ్గా లేకపోవడంతో వాహనాదారులు ఇష్టానుసారంగా వెళ్తూ ప్రమాదాలకు గురవుతున్నారు. దాంతో వీటిని అరికట్టేందుకు తిరుమలగిరి ట్రాఫిక్ కానిస్టేబుళ్లు నడుం బిగించారు. బుధవారం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధు బాబు ఆధ్వర్యంలో సురేష్ గౌడ్, సూరజ్, మహేష్ కానిస్టేబుల్‌లు డివైడర్లకు మరమ్మతు చేశారు. తాత్కాలికంగా చేసిన సేవలు వల్ల ప్రమాదాలను కొంత వరకు ఆపే అవకాశాలు ఉన్నాయని కానిస్టేబుల్ చెప్పారు

నవతెలంగాణ-కంటోన్మెంట్

కన్నుల పండువగా సీతారాముల కళ్యాణ మహోత్సవాలు



నవతెలంగాణ-బేగంపేట

శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సం బుధవారం పలు ప్రాంతాల్లో అత్యంత ఘనంగా కన్నుల పండువగా జరిగింది. సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి మాజీమంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరైనారు. సనత్ నగర్ లోని హనుమాన్ దేవాలయంలో పట్టువస్త్రాలను ఆయన సమర్పించారు. అదేవిధంగా పీజీ రోడ్డు లోని కృష్ణా నగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలోనూ ఆయన పాల్గొని మాంగల్య ధారణను తిలకించారు. పలు ప్రాంతాల్లో ఆలయాల నిర్వహకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

పద్మారావు నగర్ లోని ముషీరాబాద్ చౌరస్తాలో గల శ్రీ రామాంజనేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో, శ్రీ పోల్ బాల్ హనుమాన్ దేవాలయాలలో నిర్వహించిన కళ్యాణ మహోత్సవ పూజలలో తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి, నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, తలసాని స్కైలాబ్ యాదవ్, వెంకటేషన్ రాజు, శ్రీకాంత్ రెడ్డి, ఆలయ చైర్మెన్‌లు సంతోష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బన్సీలాల్ పేట డివిజన్‌లోని అరుణ్ జ్యోతి కాలనీలోని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం, జీవైఆర్ కాంపౌండ్ లోని జై బాజ్ రంగ్ ఆలయాలలో పూజలలో తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఆలయ చైర్మెన్ సుధీర్, కార్పొరేటర్ కుర్మ హేమలత లక్ష్మీపతి, వెంకట్ బాబు, ప్రేమ్ కుమార్, కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

రాంగోపాల్ పేట డివిజన్ లోని జీరాలోని శ్రీ రామ భజన భవన్ లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, కుర్మ బస్తీ, విశ్వకర్మ సంఘం భవనం లో, పీజీ రోడ్డులోని కృష్ణా నగర్‌లో, గైదన్ బాగ్ లోని శ్రీ వీరాంజనేయ ఆలయాల్లో వేడుకల్లో తలసాని శ్రీనివాస్ పాల్గొన్నారు. బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, నిర్వహకులు నాగిళ్ళ శ్రీనివాస్, శివ కుమార్, ప్రవీణ్, నాయకులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, ఆకుల హరికష్ణ, కిషోర్ కుమార్, మహేష్ యాదవ్, మహేందర్, సంజయ్ తదితరులు ఉన్నారు.

బేగంపేటలోని కేసరి హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన వేడుకల్లో తలసాని పాల్గొన్నారు. పూజలలో ఆలయ చైర్మెన్ నరేందర్, మాజీ కార్పొరేటర్ అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, పియూష్ గుప్తా, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

సనత్ నగర్ లోని సి టైప్ క్వార్టర్స్ లోని పార్క్ లో, రవీందర్ నగర్ కమ్యునిటీ హాల్ లో, ఉదయ్ నగర్ కమ్యునిటీ హాల్, సుందర్ నగర్ అసోసియేషన్ లో, జెక్ కాలనీ, రాజ రాజేశ్వరి నగర్ లలో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.కార్పొరేటర్ కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, నాయకులు కొలన్ బాల్ రెడ్డి, సురేష్ గౌడ్, సంజయ్, పి.శేఖర్, సతీష్, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, విజయ్ సింగ్ తదితరులు ఉన్నారు.

ఓయూ : బీఆర్ఎస్ సికింద్రాబాద్ అభ్యర్థి తీగుళ్ల పద్మారావు గౌడ్ బుధవారం వివిధ ప్రాంతాల్లో సీతారామ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామ నవమి శుభాకంక్షలు తెలిపారు. శ్రీ రాముని జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. మనుషులు సన్మార్గంలో జీవించాల్సిన తీరుతెన్నులను శ్రీ





రాముడు చాటిచెప్పారని అన్నారు. శ్రీరాముడి ఆశీసులు అందరికీ ఉండాలని ఆకాంక్షించారు. అడ్డగుట్ట, ఆజాద్ చంద్ర శేఖర్ నగర్, సితాఫలమండీ తదితర ప్రాంతాల్లో ఆయా నిర్వాహకులు ఏర్పాటు చేసిన సీతా రామ కళ్యాణం ఉత్సవాల్లో పద్మారావు గౌడ్ పాల్గొన్నారు. కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, యువ నేత రామేశ్వర్ గౌడ్, నాయకులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జ్ వల్లరపు శ్రీనివాస్ ఆయన సతీమణి వల్లరపు పద్మావతితో కలసి మెట్టుగూడ బలాంజనేయ స్వామి ఆలయంలో శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్నారు. ప్రజలకు శ్రీరాముని ఆశీర్వాదం ఉండాలని రాష్ట్రంలో వర్షాలు సంవృద్ధిగా పడి రైతులు కార్మికులు కర్షకులు చల్లగా ఉండాలని ఆయన ప్రార్థించినట్టు చెప్పారు. కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.



బేగంపేట/కంటోన్మెంట్ : కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్‌లో పలు ఆలయాల్లో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో బీజేపీ మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్, బీజేపీ కంటోన్మెంట్ అభ్యర్థి వంశీ తిలక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపికా నరేష్ అభ్యర్థులతో ప్రత్యేక పూజలు చేయించి ప్రసాదం అందించారు.

జూబ్లీహిల్స్ : ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ కాలనీ



శ్రీరామ నవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీరాములువారి కల్యాణానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ లక్ష్మి, ఎం.ఎస్ రత్నం, జి.నీలిమ, సూర్యకలా, శివ కుమారి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

బేగంపేట్ : సికింద్రాబాద్ 31 బస్ స్టాప్ సమీపంలో సికింద్రాబాద్ బెస్ట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కొంతం దీపిక హాజరయ్యారు. బెస్ట్ ఫ్రెండ్స్ గ్రూప్ సభ్యులు ఉత్తమ్ దేవర్సి గడ్డమీది శ్రీశైలం ముదిరాజ్, నవీన్ కుమార్, బట్టు శ్రీనివాస్, కష్ణ ,నరేష్, శ్యామ్, దూలప్ప, పాల్గొన్నారు



చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్ పరిధిలోని రాధిక క్రాస్ రోడ్డు, ఈసీఎల్ క్రాస్ రోడ్డు దగ్గర సొలీస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బుధవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరిగిపోతున్నదని తెలిపారు. నిత్యం పరిసర ప్రాంతాల నుంచి వివిధ పనుల కోసం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ చలివేంద్రాన్ని వెంకయ్య, తులశమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు వీరాంజనేయులు, బ్రదర్స్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు సైకిళ్లు అందజేసిన కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో ఉంటున్న వికలాంగులు రాము, కృష్ణ, నరసింహలకు మున్సిపల్ మహిళా ప్రధాన కార్యదర్శి ఈగ శ్వేత రాజు, యువ నాయకుడు కావడి రాజేష్ ఆధ్వర్యంలో మూడు చక్రాల సైకిళ్లను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడు రామారావు, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి గౌడ్, మాజీ వార్డు సభ్యులు సంతోష్ గౌడ్, రాములు, దిలీప్, మహిళ నాయకురాలు నర్మద పరుశు రాం, శ్రీనివాస్, మొదటి వార్డు మహిళా అధ్యక్షురాలు షాలోమి, ఉపాధ్యక్షులు సుశీల, శ్రావణి, యూత్ నాయకులు నాగరాజ్, రవి, కార్యకర్తలు ఉన్నారు.

చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



నవతెలంగాణ-కాప్రా

మే డే సందర్భంగా చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని చర్లపల్లి చిన్మయాస్ చైర్మెన్ జె.రోసిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌లో గందూరి ఫుడ్స్ టీం 8 వికెట్లు కోల్పోయి 12 ఓవర్లలో 112 పరుగులు చేసింది. 113 పరుగుల టార్గెట్‌తో బరిలో దిగిన కేవీఆర్ టీం 7 వికెట్లు కోల్పోయి 100 పరుగులు చేసింది. గందూరి ఫుడ్స్ టీం 13 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకున్నది. మేడే క్రీడలు విజయవంతం చేసేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ స్పోర్ట్స్ మేనేజింగ్ కమిటీ విప్లవ అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు బీవీ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, కోశాధికారి శ్రీనివాసరావు, కొండల్‌రెడ్డి, రాజు, వికాస్, పవన్, గణేష్, వెంకటేష్, ఆర్గనైజింగ్ కమిటీ పాల్గొన్నారు.

సన్ సీడ్ ఆస్పత్రిలో ఉచితంగా ఓపీ సేవలు



- ఆస్పత్రి సీఈవో డాక్టర్ అన్వేష్

నవతెలంగాణ-కాప్రా

కుషాయిగూడ సన్ సీడ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఆస్పత్రి సీఈవో డాక్టర్ అన్వేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రి నెలకొల్పి ఏడాది పూర్తయిన సందర్భంగా ఈనెల 30వ తేదీ వరకు ప్రతిరోజు జనరల్ ఫిజీషియన్ ఔట్ పేషెంట్స్‌కు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, గర్భిణీలకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, పీడియాట్రిక్స్ (చిన్నపిల్లల) ఔట్ పేషెంట్స్‌కు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎలాంటి ఫీజులు లేకుండా ఉచిత కన్సల్టెన్సీ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఆస్పత్రి డయాగ్నొస్టిక్ సెంటర్‌లలో 20శాతం రాయితీ ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనుముల నరసింహారెడ్డి, నరసింహారావు, డాక్టర్ అన్వేష్, డాక్టర్ భానుచందర్, డాక్టర్ స్వాతి, డాక్టర్ పావనీలు పాల్గొని 300 మంది పేషెంట్లకు బీపీ, షుగర్, థైరాయిడ్, గైనకాలజీ, డెంటల్, డెర్మటాలజీ సమస్యలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సన్‌సీడ్ ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.

అనారోగ్యంతో పంచాయతీ కార్మికుడు మృతి



- సీఐటీయూ నేతల సంతాపం

నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం ఎదులబాద్ గ్రామపంచాయతీలో పంపు ఆపరేటర్‌గా పనిచేస్తున్న పంచాయతీ కార్మికుడు జవాజి సత్తయ్య (55) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మరణించాడు. ఆయన మరణ వార్త తెలుసుకున్న సీఐటీయూ జిల్లా నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్. సబితలు ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్తయ్య గ్రామ ప్రజలకు ఎన్నో సేవలు అందించారని చెప్పారు. ఆయన మరణం ప్రజలకు తీరనిలోటన్నారు. ఎదులాబాద్‌లో 30 ఏండ్లుగా చాలీచాలని వేతనంతో గ్రామానికి సేవలు అందించారని చెప్పారు. ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో మల్లేష్, భిక్షపతి, సుధాకర్, వేణు, శివ, అల్లం శ్రీను, సత్తమ్మ లక్ష్మమ్మ కౌసల్య చంద్రమ్మ, సుజాత, కమలమ్మ, శ్రావణి, జ్యోతి, జంగమ్మ, రాధా, భవానీ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చక్రపురంలో శ్రీరామనవమి పానకం పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

శ్రీరామనవమి సందర్భంగా కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో చక్రిపురం క్రాస్ రోడ్డులో బుధవారం పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాప్రా సర్కిల్ అధ్యక్షులు కే.యాదగిరి ముదిరాజ్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కుషాయిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పిట్టల నాగరాజు ముదిరాజ్, గడ్డల పాండు ముదిరాజ్ మాట్లాడుతూ.. ఐదేండ్లుగా శ్రీరామనవమి రోజున ఈ పానకం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ముదిరాజుల మధ్య ఐక్యత లేకపోవడంతో అస్తిత్వాన్ని కోల్పోవస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఏర్పడ్డాక ముదిరాజుల్లో ఐక్యతను పెంచేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగానే దసరాకు అలై.. బలై.. కార్యక్రమం, శ్రీరామనవమికి పానకం పంపిణీ, ప్రతీ ఏడాది నూతన క్యాలెండర్ ఆవిష్కరణ వంటి కార్యక్రమాలు చేస్తున్నామని చెప్పారు. ఐక్యతతో ఉంటే మరింత అభివృద్ధి చెందడానికి వీలుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సంఘం సభ్యులు శంకర్, విజయ్, ప్రశాంత్, శ్రీకాంత్, కనకయ్య, రాజు, గణేష్, నాగేష్, భరత్, ప్రేమ్, సంతోష్, శేఖర్, రాజు, ఆంజనేయులు, శ్రీనివాస్, రమేష్, రవి, మల్లేష్, బాలేష్, హరిబాబు, అరవింద్, ఈశ్వర్, రాము, సతీష్, రమేష్, మల్కాజిగిరి మండల అధ్యక్షులు సాంబరాజు పాల్గొన్నారు.

నేటి నుంచి నామినేషన్లు

- 25వ తేదీ వరకు స్వీకరణ
- మొదటి రోజు ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు
- హాజరుకానున్న కేంద్ర మంత్రులు హరిదీప్‌సింగ్ పూరి, కిషన్‌రెడ్డి
- 19, 22 తేదీల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్స్ వేసే ఛాన్స్..!



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి రెడీ అవుతున్నారు. నేటి నుంచి 'మల్కాజిగిరి' పార్లమెంట్ స్థానానికి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌తో పాటు ఇతర పార్టీలు, స్వతంత్ర్య అభ్యర్థులు సైతం నామినేషన్లు వేసే అవకాశం కనిపిస్తోంది. కాగా నేడు నోటిఫికేషన్ వెలువడిన వెంటనే నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఈ ప్రక్రియ ఈ నెల 18 నుంచి 25వ తేదీ వరకు కొనసాగనుంది. ఉదయం 11 నుంచి సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్ల దాఖలకు సమయం ఉంటుంది. సెలవు దినం ఆదివారం మినహా మిగతా అన్ని పని దినాల్లో నామినేషన్లను స్వీకరిస్తారు.

రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో స్వీకరణ

మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌కు ఎన్నికల అధికారిగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ వ్యవహరిస్తున్నారు. రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. ఇందుకు అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఇక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితో కలిపి మొత్తం ఐదు మందిని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి అనుమతిస్తారు. ఒక్క అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుంది. అభ్యర్థులు తమపై ఏమైనా కేసులు ఉంటే వాటి వివరాలను తప్పని సరిగా పత్రికలు, ఛానెళ్ల ద్వారా వెల్లడించాల్సి ఉంటుంది.

నేడు ఈటల రాజేందర్ నామినేషన్

నామినేషన్ల దాఖలు మొదటి రోజు గురువారం ఉదయం 11 గంటలకు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు హరిదీప్‌సింగ్ పూరి, కిషన్‌రెడ్డి హాజరు కానున్నారు. శామీర్‌పేటలోని ఈటల రాజేందర్ నివాసం వద్ద ఉదయం 8 గంటలకు జరిగే సభకు ఇద్దరు కేంద్ర మంత్రులు హాజరు కానున్నారు. అనంతరం ర్యాలీతో మేడ్చల్- మల్కాజిగిరి కలెక్టరేట్ వద్దకు చేరుకుంటారు. బిట్స్ బిలానీ చౌరస్తా లేదా కలెక్టరేట్ గేట్ వద్ద అభ్యర్థి వెంట వచ్చిన వారిని ఆపేసి, అభ్యర్థితోపాటు మరో నలుగురిని మాత్రమే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి అనుమతిస్తారు.

19 లేదా 22 తేదీల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నామినేషన్లు..!

మొదటి రోజు ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడం లేనట్టుగా సమాచారం. ఈ నెల 19న ఏకాదశి, 22 చతర్థశి ఉండటంతో, ఈ రోజుల్లో నామినేషన్లు వేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ ఎనిమిది రోజుల్లో స్వతంత్ర అభ్యర్థులతోపాటు మరికొన్ని పార్టీల నుంచి కూడా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉంది. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 25వ తేదీ సాయంత్రం 3 గంటలతో ముగియనుంది.

వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవం

- అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం
- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- ప్రత్యేక పూజలు చేసిన సునీతామహేందర్ రెడ్డి, మలిపెద్ది సుధీర్‌రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ - జవహర్‌నగర్

శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం జవహర్ నగర్‌లోని వివిధ ఆలయాల్లో ఉదయం 11:59 నిమిషాలకు అభిజిత్ లగ్నం ముహూర్తంలో వైభవంగా నిర్వహించారు.

అంబేద్కర్ నగర్‌లో..



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్‌లో ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మేయర్ శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, కార్పొరేటర్లు ప్రత్యేక పూజలు చేశారు.

బాలాజీనగర్‌లో..



బాలాజీ నగర్‌లోని హనుమాన్ ఆలయంలో నిర్వహించిన కల్యాణ మహోత్సవానికి జవహర్ నగర్ మేయర్ దొంతగాని శాంతి కోటేష్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తాలు ముఖ్యతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలను తెలిపారు. ఇదిలా ఉంటే భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు పూర్తి ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లకు సహకరించిన వారికి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో..



అంబేద్కర్‌నగర్‌లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నంగునూరు అశోక్ కుమార్, యువజన సంఘం అధ్యక్షులు కందిబండ సతీష్ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల కల్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూడో డివిజన్ కార్పొరేటర్ బల్లి రోజా శ్రీనివాస్, కేఎస్ఆర్ కాలనీవాసులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

వికలాంగుల కాలనీలో..



శ్రీరామనవమి సందర్భంగా వికలాంగుల కాలనీలో డివిజన్ అధ్యక్షుడు బూడిద వెంకటేశ్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం జరిపించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

శామీర్‌పేటలో..



శ్రీరామ నవమి సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కాంగ్రెస్ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి పట్నం సునీతారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , తోటకూర వజ్రేశ్ యాదవ్, శామీర్‌పేట్ మండల ఎన్నికల ఇన్‌చార్జి నక్క ప్రభాకర్ శ్రీ సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శామీర్‌పేట్ మండల మాజీ జెడ్పీటీసీ బాలేష్, తూంకుంట మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, అల్వాల్ సొసైటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, పోతాయిపల్లి మాజీ ఉప సర్పంచ్ రాజు, మున్సిపల్ ఉపాధ్యక్షులు మురళీగౌడ్, రాము, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, కిసాన్ సెల్ అధ్యక్షులు ధర్మారెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త భారతమ్మ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శేశాంత్, ప్రధాన కార్యదర్శి రమేష్, సాయి మనీష్, బాబు, భిక్షపతి, గౌతమ్ గౌడ్, మహేందర్, ప్రదీప్, రవీందర్ గౌడ్, దుర్గయ్య, సాయిలు, పాండు, సాయి, సాయికృష్ణ, వెంకటేష్, శ్రీకాంత్ రెడ్డి, కిషోర్, రోహిత్ రెడ్డి,యన్ యస్ యు ఐ నాయకులు హర్షవర్ధన్ రెడ్డి,భరత్ గౌడ్,సాయి, ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

మూడుచింతలపల్లిలో..



మూడుచింతలపల్లి మండల వ్యాప్తంగా సీతారాముల కల్యాణం కన్నుల పండుగగా జరిగింది. కాగా లక్ష్మాపూర్ గ్రామ పరిధిలోని రాములగుట్టలో రాములగుట్ట ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సీతారామచంద్ర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి రాములోరి కల్యాణాన్ని వీక్షించి స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హారిక మురళీగౌడ్, డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు జాము రవి, మాజీ ఉపసర్పంచ్ వైద్యనాథ్, సత్యనారాయణ, గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా, మర్యాల వీరేశం, క్యాతం మధుకృష్ణ, చినలచ్చ శ్రీనివాస్, క్యాతం రవి, గౌటే గోపాల్, శావుకారి, లగిశెట్టి అరుణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో..



మేడ్చల్ మండల వ్యాప్తంగా బుధవారం శ్రీరామనవమి వేడుకలు నిర్వహించారు. మండల పరిధిలోని పూడూరు గ్రామంలో నిర్వహించిన సీతారామ చంద్రుల కల్యాణ మహోత్సవంలో బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు ఆయనకు శాలువా కప్పి సన్మానించారు. ఎంపీటీసీ నీరుడు రఘు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, ఆర్.మల్లారెడ్డి, నక్క మల్లికార్జున్, సింగరేణి పోచయ్య, కృష్ణ, గోపాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన సీతారామ చంద్రుల కల్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సాయిపేట శ్రీనివాస్ యాదవ్, లక్కిరెడ్డి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు బేరి ఈశ్వర్, నరేందర్, భక్తులు పాల్గొన్నారు.

ఘట్కేసర్‌లో..



ఉమ్మడి ఘట్కేసర్ మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు కనుల పండుగగా జరిగాయి. బుధవారం ఘట్కేసర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణోత్సవాలు జరిగాయి. ఆలయాలను పచ్చటి తోరణాలు, పందిళ్లను వేసి కల్యాణ వేదికలు ఏర్పాటు చేసి విద్యుత్ దీపాలతో అలంకరించి ముస్తాబు చేశారు. ఘట్కేసర్‌లోని మున్సిపల్ కార్యాలయం వద్ద, శివారెడ్డిగూడ దండ్లగడ్డ ప్రసన్న వీరాంజనేయస్వామి-మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలో, కొండాపూర్‌లోని అక్కన్నమాదన్న ఆలయం, చౌదరిగూడ వెంకటాద్రిటౌన్ షిప్ శ్రీకోదండ రామచంద్రస్వామి ఆలయంలో, చౌదరిగూడలోని శ్రీసీతారామాంజనేయస్వామి, ఎదులాబాద్‌లోని రామాలయం దేవాలయ ఆవరణల్లో శ్రీ సీతారాములు కల్యాణం జరిగింది. చౌదరిగూడ వెంకటాద్రి టౌన్ షిప్‌లో కోదండ రామచంద్రస్వామి దేవాలయం 18వ వార్షికోత్సవం సందర్భంగా దేవాలయ శాశ్వత ధర్మకర్త దంపతులు బైరు రమాదేవి రాములు గౌడ్ ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొనగా ఆయనను రాములు గౌడ్ దంపతులు సన్మానించారు. అనంతరం భక్తులకు పానకం, వడపప్పు ప్రసాదంగా పంపిణీ చేసి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో..



శ్రీ రామ నవమి సందర్భంగా అల్వాల్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో సీతా రామచంద్ర స్వామి కల్యాణమహోత్సవం పూర్తి సాంప్రదాయ వైభవంగా జరిగింది. ఈ దివ్య ఘట్టం కల్యాణానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి అన్నదానం చేశారు.

కాప్రాలో..



శ్రీ రామనవమి సందర్భంగా ఓల్డ్ మల్లాపూర్‌లోని సీతా రామాంజనేయ స్వామి ఆలయం, అశోక్ నగర్ శ్రీరామాలయంలో, గోకుల్ నగర్ అయ్యప్పస్వామి ఆలయంలో, శ్రీ నందీశ్వరాలయంలో, నెహ్రూనగర్, కేఎల్‌రెడ్డి నగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయం, మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివిధ ఆలయాలల్లో సీతారాముల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి హాజరైయ్యారు.

చెన్నకేశవస్వామి ఆలయంలో..



శ్రీరామనవమి సందర్భంగా కాప్రా డివిజన్‌లోని చెన్నకేశవ స్వామి ఆలయంలో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హాజరయ్యారు.

మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీలో..



మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ ఫోర్త్ డివిజన్‌లోని సీతారామ కల్యాణ మహోత్సవానికి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ పాల్గొన్నారు. పోచమ్మ గుడి, వెంకటేశ్వర ఆలయంలో శ్రీసీతారాముల కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ అధికార ప్రతినిధి మునిగంటి రాం ప్రదీప్, బ్రహ్మాచారి ,లింగం, దేవేందర్, ఉమారాణి, రాజేశ్వర్ రావు, రవీందర్, సూరజ్, మురళీ చారి పాల్గొన్నారు.

నాచారం డివిజన్‌లో..



శ్రీరామనవమి సందర్భంగా నాచారం డివిజన్‌లోని శ్రీనగర్ కాలనీ హనుమాన్ ఆలయంలో, వీఎస్టీ కాలనీ పార్కులో నిర్వహించిన శ్రీ సీతారామ కల్యాణోత్సవానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

పట్టు వస్త్రాలను సమర్పించిన బొంతు శ్రీదేవి



శ్రీరామ నవమి సందర్భంగా చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ కుషాయిగూడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన కల్యాణం సందర్భంగా రాముల వారికి పట్టు వస్త్రాలు, సీతమ్మకు చీర, గాజులు, ముత్యాల తలంబ్రాలు, ఓడి బియ్యం, పూలదండలు సమర్పించారు. కుషాయిగూడలోని శ్రీవెంకటేశ్వర స్వామి టెంపుల్, కన్యకా పరమేశ్వరి టెంపుల్, వాసవీ శివనగర్, నెహ్రూ నగర్ కాలనీ తుల్జా భవానీ టెంపుల్, గాంధీ నగర్ కాలనీ, చక్రిపురం కాలనీ, భగవాన్ కాలనీ, రెడ్డి కాలనీ కాలనీల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవానికి బొంతు శ్రీదేవియాదవ్ హాజరై పూజలు చేశారు.

శ్రీ సాయి బాలాజీ ఎన్‌క్లేవ్‌లో శ్రీరామ నవమి వేడుకలు



నవతెలంగాణ-దుండిగల్

మల్లంపేటలోని శ్రీ సాయి బాలాజీ ఎన్‌క్లేవ్ రోడ్ నెం 01 లో సీతారాముల కళ్యాణం వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను సాయి బాలాజీ అసోసియేషన్ స్వచ్ఛదంగా గత 3సం॥రాల నుంచి నిర్వహిస్తున్నారు. భక్తులు, కాలనీవాసులందర కలిసి కమిటీని అభినందించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి బాలాజీ అసోసియేషన్ మెంబర్స్ చిరంజీవి, అరుణ్ కుమార్, బస్వరాజు, సుబ్రహ్మణ్యం, రవీంద్ర రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, మహేష్, ప్రసాద్, కాలనీవాసులు భక్తులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప 33వ డివిజన్‌కు చెందిన రజనీ అనే మూగ వికలాంగురాలుకి గత నాలుగు సంవత్సరాలుగా తన అనారోగ్య స్థితిని అధికారులకు, నాయకులకు తెలియజేశారు. అయిన సదరన్ సర్టిఫికెట్ రాలేదని, సీనియర్ కాంగ్రెస్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి రజని అనారోగ్య స్థితిని తెలుసుకొని సహకార అందించడంతో సదరన్ ధ్రువ పత్రము జారీ చేశారు. ఈ మేరకు బుధవారం కొలను శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యుల సమక్షంలో రజనికి అందజేశారు. ఈ సందర్భంగా కొలను శ్రీనివాస్ రెడ్డికి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫణి, నరసింహ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దుండిగల్

ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శ్రీరామనవమి పర్వదినాన, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాల్లో భాగంగా అవని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకురాలు, కాంగ్రెస్ మహిళా నాయకు రాలు శిరీష సత్తూర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కూన సత్యం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, మధు, గాయత్రి తదితరులతో కలిసి, ఆల్విన్ కాలనీ డివిజన్లోని పలు రామాలయాల్ని దర్శించుకుని, శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలలో పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాదాలు వడ్డించి, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని కోరారు.



ఆల్విన్ కాలని డివిజన్‌లలో శ్రీ రామనవమి వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్...
నవతెలంగాణ-కూకట్‌పల్లి



వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ పట్టాభి సీతా రామ కళ్యాణంలో పాల్గొన్న రోజా దేవి రంగారావు..
నవతెలంగాణ-కూకట్‌పల్లి



స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు... నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని అయోధ్య నగర్ లో, శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వామి,మ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్వర్యంలో, నిర్వహించిన శ్రీ సీతారా ముల కళ్యాణ మహోత్సవానికి, ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, పెద్దలు, కె.యం.ప్రతాప్ హాజరయ్యారు. ప్రత్యేక పూజాలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ..
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



శ్రీరామ నవమి వేడుకలలో పాల్గొన్న కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, తదితరులు
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో మేయర్ వారి కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
నవతెలంగాణ-దుండిగల్



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ చైర్మెన్, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.
నవతెలంగాణ-దుండిగల్



రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...
నవతెలంగాణ-కూకట్‌పల్లి



జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలో, కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో, గార్డెన్ బస్తీలో, 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర నగర్‌లో నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్స వాలకు, వారి యొక్క ఆహ్వానం మేరకు, ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె. పి. విశాల్ గౌడ్ హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



శ్రీరామనవమి వేడుకలలో ముఖ్య అతిథిగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి పాల్గొన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా బుధవారం గాజుల రామారంలో నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కేకేఎం ట్రస్ట్ చైర్మెన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



శ్రీరామ నవమి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధి లో చంద్రగిరి నగర్, శ్రీనివాస్ నగర్, బి.ఎచ్.ఈ.ఎల్ విస్తా కాలనీ, శ్రీని ఎంక్లేవ్, గాయత్రి నగర్, ఎచ్.ఎ.ఎల్. రాఘవేంద్ర కాలనీ, కుత్బుల్లాపూర్ గ్రామం, అయోధ్య నగర్, ప్రసూన నగర్, వాజపేయి నగర్, సంజీవయ్య నగర్, శ్రీరాం నగర్, గాజులరామారం, సంజయ్ గాంధీ నగర్ ల లోని పలు శ్రీరాముని ఆలయాలలో పాల్గొని, పలు కాలనీ సభ్యలు ఏర్పాటు చేసిన శ్రీ సీతరాముల కల్యాణ మహోత్సవాలలో పాల్గొని స్వామి వారిని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి..
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని బుధవా రం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని నందానగర్ హనుమాన్ దేవాలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానం ద్, కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్,జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి బీసు వెంకటేశం గౌడ్ లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో నందన్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఈ కార్యక్రమంలో నందన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు కార్తీక్ గౌడ్ మారయ్య హరిబాబు రమ్మి గౌడ్, సుదర్శన్ గౌడ్ హాజరయ్యారు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



గాంధీనగర్‌లోని శ్రీ రామలింగేశ్వర ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని సీతా రాముల కళ్యాణం ఘనంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్,మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలం గౌడ్, స్థానిక కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో అలయ కమిటీ సభ్యులు సత్యనారాయణరావు, రంగా శ్రీనివాస్ గౌడ్, బిక్షపతి, నరసింహ, కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



శ్రీరామనవమి సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గ దేవాలయాలలో, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడ, బాలానగర్ లోని దుర్గా దేవి ఆలయం, చెరబండరాజు కానీలలో అంజనేయ స్వామి దేవాలయాలలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి పాల్గొన్నారు.
నవతెలంగాణ-బాలానగర్

పైప్ లీకేజీతో వృధాగా పారుతున్న నీరు..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

పైప్ లీకేజీతో వృధాగా రోడ్డు పై పారుతున్న మంచి నీరు... మంచి నీటి సరఫరా సమయంలో మంచి నీరు వృధా...అసలే వేసవి కాలం నీటి కొరతతో అల్లాడుతున్న జనం.. అయినా నీటి పొదుపు చేయలేక పోతున్న జలమండలి అధికారులు అని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా మంచి నీటి వృధా అయినా పట్టించుకోని అధికారులు, కూకట్‌పల్లి సర్కిల్ వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని, కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ ఎదురుగా, బాగ్ అమీర్, ప్రగతి కళాశాల సమీపంలో భూగర్భ మంచి నీటి పైప్ లైన్ లీక్ అవడంతో, గత నెల రోజులుగా మంచి నీరు రోడ్డుపై వృధాగా పారుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు తెలుపుతున్నారు. మంచి నీటి సరఫరా సమయంలో నీటి లీకేజ్ వల్ల ప్రగతి కళాశాల నుంచి కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ సర్వీస్ రోడ్డు ద్వారా రామాలయం కమాన్ వరకు వరదలా పారుతున్న మంచి నీరు.. స్థానిక లైన్ మెన్ చూసి చూడనట్టుగా వెళ్లడం తప్ప, మరమ్మత్తులు చేయించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి, లీకేజీ మరమ్మత్తులు చేయించి మంచి నీటి వృధాను ఆపాలని స్థానికులు కోరారు.

రైతు బజార్ ఖాళీ జాగాలో అసలేం జరుగుతోంది..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి మండలం, ఎల్లమ్మ బండ రైతుబజార్ సమీపంలో ఖాళీ జాగాలో అసలేం జరుగుతుంది.. భూమి విలువ రోజు రోజుకి పెరుగుతుండటంతో... మాదంటే మాదని ఘర్షణకు దిగుతున్న ఇరు వర్గాలు. ఖాళీ జాగా కనపడితే చాలు అక్కడ వివాదం మొదలవుతుంది. అలాంటిదే ఈ ఘటన.. ఎల్లమ్మ బండ రైతు బజార్‌ను ఆనుకుని ఉన్న ఖాళీ జాగా మాదే అంటూ కొందరు.. ఉదయం పూట బెస్మెట్ కడితే, మరికొందరు సాయంత్రానికి ఆ జాగా మాదే అంటూ తమ అనుచరులతో కలిసి కూల్చేయడం జరిగింది. ఇదంతా మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన నాటకీయ తంతు.. ఇదిలా ఉండగా బుధవారం రోజున ఆ కాళీ స్థలం జేసీబీ సహాయంతో చదును చేసేందుకు పూనుకున్న వాళ్ళని ,స్థానిక బస్తీ వాసులు ఈ స్థలంలో లైబ్రరీ, మహిళా మండలి కొరకు ఈ స్థలాన్ని కేటాయించారు. ఈ స్థలాన్ని మీరెందుకు చదును చేస్తున్నారని అడ్డుకుని వాగ్వాదానికి దిగడంతో జెసీబీని తెచ్చిన వారు తెచ్చినట్టుగా వెనక్కి పంపడం జరిగింది. ఇదే విషయం పై రెవెన్యూ అధికారిని సంప్రదించగా....అది 336 సర్వే నంబర్లోని భూమి అని, అక్కడ గతంలోనే లైబ్రరీ, మహిళా మండలి కార్యాలయాలకి కేటాయించడం జరిగిందని..అందులో ఎలాంటి ప్రయివేటు వ్యక్తులకు హక్కులు లేవని తెలిపారు.

సీతారాముల కళ్యాణోత్సవ వేడుకలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో సీతారాముల,హనుమాన్ దేవాలయాల ప్రాంగణంలో బుధవారం శ్రీరామనవమి పురస్కరించుకొని సీతారాముల కల్యాణోత్సవ వేడుకలు అంగరంగవైభవంగా నిర్వహించారు. రంగారెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వెంకట్రాంరెడ్డి నగర్‌లో గల సీతారాముల వారి దేవాలయంలో కళ్యాణోత్సవం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కమనీయంగా జరిగింది. స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కార్పొరేటర్ బి.విజయ శేఖర్ గౌడ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గాడిచర్ల కనకరాజు,ప్రధాన కార్యదర్శి వీరభద్రరావు, కోశాధికారి సావంత్ కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రం నారాయణ, ముఖ్య సలహాదారులు ఎస్.లక్ష్మణ్ గౌడ్, పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

గాజులరామారం డివిజన్‌లో..

ఉమాదేవినగర్‌లో గల శ్రీ శివ కేశవ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఆలయ నిర్వహణ కమిటీ,యూత్ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ రామ నవమి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కూరపాటి కరుణాకర్ రాజు, పి.సమ్మయ్య యాదవ్,కే కృష్ణమూర్తి గుప్తా, ఎం.అశోక్ చారి, పి.రాములు గౌడ్, కూరపాటి శ్రీరామరాజు, యూత్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, శంకర్, క్రాంతి, మల్లికార్జున్ పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.



జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో...

మగ్దూమ్ నగర్‌లోని శ్రీ శివ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ.అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు కొలుకుల జైహింద్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సాయంత్రం పురవీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తారు.



ఈటలను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని కేపిహెచ్‌బీ కాలనీ డివిజన్ బీజేపీ కన్వీనర్ గురు ప్రసాద్ అన్నారు. కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ బీజేపీ కన్వీనర్‌గా గురు ప్రసాద్ నియమితులైన సందర్భంగా బుధవారం పలువురు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గురు ప్రసాద్ మాట్లాడుతూ డివిజన్‌లో ఉన్న సభ్యులందరిని కలుపుకోని పార్లమెంటు అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావాలని నరేంద్ర మోడీ మూడోసారి ప్రధానమంత్రి అవుతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు పార్టీల అతీతంగా ఈటెల రాజేందర్ ను మల్కాజిగి రి ఎంపీగా గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం కూకట్‌పల్లి ఇన్‌చార్జి మాధవరం కాంతారావుకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా కోకన్వీనర్ పద్మయ్య రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యులు సూర్యప్రకాష్, పాపయ్య గౌడ్ కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

5
నవతెలంగాణ
ఎల్బీనగర్ -మహేశ్వరం
గురువారం | ఏప్రిల్ 18, 2024 | www.navatelangana.com

10 క్వింటాళ్ల

రేషన్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ - హయత్ నగర్

అమాయక పేద ప్రజల నుండి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అధిక ధరకు విక్రయాలు చేస్తున్న ఓ వ్యక్తిని వనస్థలిపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురం విజయపురి కాలనీకి చెందిన జమాల్, యాకత్‌పురాకు చెందిన ఇమ్రాన్‌తో కలిసి చేస్తున్న బియ్యం వ్యాపారంలో భాగస్వామ్యం అయ్యాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు జమాల్‌ను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి 10 క్వింటాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తర్వాత నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఇమ్రాన్ పరారీ లో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

పారుతున్న మురుగు



నవతెలంగాణ - మలక్ పేట్

మూసారాంబాగ్ నుండి మలక్‌పేట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో మురుగు పారుతోంది. పారిశుధ్య సిబ్బంది సకాలంలో మురుగు పూడిక తీయక పోవటంతో మురుగు స్తంభించి దోమలు వృద్ధి చెందుతున్నాయి. ప్రధాన రహదారి కావటంతో ఈ మార్గంలో నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. కానీ మురుగు వలన వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పదించి వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

చేవెళ్లలో రంజిత్‌రెడ్డి విజయం ఖాయం

- ఎల్మేటీ అమరేందర్ రెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.జీ.రంజిత్ రెడ్డి విజయం సాధించడం ఖాయమని టీపీసీసీ కార్యదర్శి, కాంటెస్టెంట్ ఎమ్మెల్యే ఎల్మేటీ అమరేందర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి, మాజీ శాసన సభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి ఆదేశానుసారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మల్లాపూర్‌లోని వై ఏ ఆర్ కన్వెన్షన్ హాల్లో జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు అహ్మద్ బాం అధ్యక్షతన బూత్ స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఇంచార్జి నిజాముద్దీన్, దేప భాస్కర్ రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. చేవెళ్లలో డా.జీ.రంజిత్ రెడ్డిని గెలిపించడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలంతా కలసి కట్టుగా పనిచేసి విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, జల్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ జాంగిర్ భాయ్, నాయకులు ఇక్బాల్ బిన్ ఖలీఫ్, జాకీర్ భాయ్, వంగేటి మధుసూదన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మధుయాష్కీకి పలువురి నేతల పరామర్శ




నవతెలంగాణ - హయత్ నగర్

మాతృవియోగం పొందిన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్‌ను పలువురు రాజకీయ ప్రముఖులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా హయత్ నగర్‌లో మధుయాష్కీ గౌడ్ మాతృమూర్తి అనసూయ చిత్రపటానికి వారు నివాళులర్పించారు. తర్వాత మధుయాష్కీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. పరామర్శించిన వారిలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, రాష్ట్ర మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పరమేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జి సురభి ద్వివేది, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిడి శివ చరణ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పాత నేరస్తుడు అరెస్ట్





నవతెలంగాణ - హయత్ నగర్

నిద్రిస్తున్న ఓ మహిళ మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును దొంగిలించిన పాత నేరస్తుడిని వనస్థలిపురం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వనస్థలిపురంలోని సచివాలయ నగర్ కాలనీలో నివాసం ఉంటున్న మంగిశెట్టి భాగ్యలక్ష్మి అనే మహిళ తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో ఈ నెల 14న ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును అపహరించుకుపోయాడు. వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన పోలీసులు వనస్థలిపురంలోని ఎన్ జీ ఓస్ కాలనీ వద్ద ఓ బంగారం దుకాణంలో నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితుడు సాహెబ్ నగర్‌లోని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన గోనుగండ్ల రాజేష్‌గా గుర్తించారు. వెంటనే అతని వద్ద నుండి 3.5తులాల బంగారు పుస్తెల తాడును స్వాధీనం చేసుకున్నారు. తర్వాత అతన్ని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

కల్యాణం.. కమనీయం..



నవతెలంగాణ- మలక్‌పేట్

అర్చకుల వేద మంత్రాల మధ్య సీతా రాముల కల్యాణ మహోత్సవం వైభంగా జరిగింది.

నవతెలంగాణ- చైతన్యపురి

సీతారాముల కల్యాణాన్ని అష్టలక్ష్మీ దేవాలయంలో ప్రధాన అర్చకులు మరిగంటి రాఘవాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోమ సురేష్, ఫౌండర్ చైర్మన్ గౌరీ శెట్టి చెందరశేఖర్ గుప్తా, గంప జగన్, అంజయ్య, శ్రవణ్ కుమార్, సుధాకర్, యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ఆలయాల్లో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన సీతా రామ కళ్యాణ మహోత్సవంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, శ్యామ్ చరణ్ రెడ్డి, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజకవర్గం ఆర్కేపురం డివిజన్‌లో శ్రీరామ నవమి వేడుకలను ఎన్టీఆర్ నగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఈ సీత రాముల కళ్యాణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, మధుర రెడ్డి దంపతులు పాల్గొన్నారు.



నవతెలంగాణ -నాగోల్

కొత్తపేట, నాగోల్, మన్సూరాబాద్, హయత్ నగర్, వనస్థలి పురం, బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ల పరిధి లోని పలు కాలనీలలో నిర్వహించిన సీతారాముల కల్యాణ మహెూత్సవం లో వంల ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.





నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లిలోని శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా సీతారామ కళ్యాణాన్ని భక్తుల మధ్య ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడ లక్ష్మీ మెగా టౌన్ షిప్ లోని ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని ఉమ్మడి ప్రతాప్ రెడ్డి - యశోద ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బొగ్గు శ్రీను, కార్యదర్శి మెండే కొండల్ యాదవ్, ట్రెజరర్ శివ శంకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దేప సందీప్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు జీఆర్ కరుణాకర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్

కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన సీతా రాముల కల్యాణానికి ఆలయ చైర్మన్ నల్ల రఘుమారెడ్డి దంపతులు వస్త్రాలు సమర్పించారు. ఈ కల్యాణంలో ఆలయ కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస శర్మ, ధర్మకర్తలు మేక సురేందర్ రెడ్డి, నారగోని శ్రీనివాస్ యాదవ్, చాతిరి మధుసూదన్ సాగర్, గూడూరు మధుసూదన్ రెడ్డి, చీర తిరుమలేష్, చేగోని సురేష్ గౌడ్, గోరిరెడ్డి అంజి రెడ్డి, బిల్లకంటి కిరణ్ కుమార్, బీసుకుంట్ల సతీష్ గౌడ్, ముద్ద కళ్యాణ్ చక్రవర్తి, బబ్బూరి ఆనంద్ కుమార్ గౌడ్, సాంబరాజు శైలజ తదితరులు పాల్గొన్నారు.





నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, మజీద్‌పూర్ గ్రామంలో జరిగిన సీతారాముల కల్యాణానికి తాజా, మాజీ సర్పంచ్ పోచంపల్లి స్వాతి సుధాకర్ రెడ్డి దంపతులు పుస్తె మెట్టెలు, పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకల్లో గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని అగ్రికల్చర్ కాలనీ ప్రతినిధుల ఆధ్వర్యంలో జరిగిన శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పలువురు నాయకులు.





నవతెలంగాణ - సంతోష్ నగర్

ఆలయ చైర్మన్ సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో విజయ దుర్గాదేవి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏబీవీ బుచ్చిరెడ్డి, యాదగిరి రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి, జైంట్ సెక్రెటరీ రత్నమాచారి, ఆర్గనైజేషన్ సెక్రెటరీ బద్రి రావు, సుందర్, కుమార్, అనిల్ రెడ్డి, జంగారెడ్డి, శంకర్, దామోదర్ రెడ్డి, విజయలక్ష్మి, స్వర్ణలత, కృష్ణవేణి, లక్ష్మి, సంతోష్, వేణుగోపాల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్‌లోని పలు కాలనీలో నిర్వహించిన సీతారాముల కల్యాణంలో కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల సురేంద్రనాథ్ యాదవ్‌లు, నాయకులు కేశిరెడ్డి పద్మా రెడ్డి, సిద్దల ఐలయ్య, రావుల శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ రావు, శ్రీకాంత్ చౌదరి, నరసింహ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- చైతన్యపురి

శ్రీరామ నవమి సందర్భంగా చైతన్యపురి డివిజన్‌లో జరిగిన సీతా రామ కళ్యాణ మహెూత్సవంలో కార్పొరేటర్ రంగా నర్సింహా గుప్తా, బీజేపీ నాయకులు రుద్రారపు శంకర్, గంగబోయిన వినోద్ యాదవ్, వెంకట రమణ్ పాల్గొన్నారు.



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంజపూర్ గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయం, ఆపిల్ అవెన్యూ కాలనీలో తుర్కయంజాల్ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపల్ చైర్‌పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామ్ రెడ్డి, మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు పల్లమ్ బుచ్చయ్య గౌడ్, కౌన్సిలర్‌లు బొక్క రవీందర్ రెడ్డి, బొక్క శ్రీలత గౌతమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్ పేట్

సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకొని మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ గ్రామంలో పునర్నిర్మాణంలో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి మన ఊరు - మన గ్రంథాలయం (విలేజ్ లైబ్రరీ) ఫౌండర్, ఆదర్శ ఫౌండేషన్ చైర్‌పర్సన్ జి. అనితారెడ్డిల పిల్లలు దంత వైద్య విద్యార్థిని జి.హరిత, అద్విత్ కలిసి తమ కిడ్డి బ్యాంక్ నుండి రూ.21వేలను గుడి చైర్మన్ మర్రి నర్సింహారెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మర్రి హనుమంతరెడ్డి, మాజీ కౌన్సిలర్ కుమార్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, లింగారెడ్డి, శంకర్, గజ్జల బాలరాజు, ఆనందరెడ్డి, కృష్ణా గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నవతెలంగాణ - తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్‌లో రంగనాయకుల స్వామి ఆలయంలో నిర్వహించిన సీతా రాముల కల్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- బడంగ్ పేట్

మహేశ్వరం నియోజవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడ శ్రీకృష్ణ దేవాయంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు డి.కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరామనవమిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షురాలు కళ్యాణ లక్ష్మి, కమిటీ సభ్యులు రవి, కృష్ణ మూర్తి, బాల్ రాజ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ శ్రీ వేంకటేశ్వర దేవాలయం, బాలాపూర్‌లోని దేవతాల గుట్ట శ్రీ స్వయంభూ ఆంజనేయ స్వామి దేవాలయం, బడంగ్ పేట్ లోని మల్లికార్జున కాలనీలో సీతారాముల కళ్యాణ మహెూత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



నవతెలంగాణ - చైతన్యపురి

మహేశ్వరం నియోజవర్గం విజయ రామాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా సీతా రాముల కళ్యాణాన్ని నిర్వహించారు. ఈ మహోత్సవంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, శంకర్, మహేందర్, బాల రెడ్డి, శ్రీశైలం యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు రవీంద్ర, బాలకృష్ణ, అరవింద్, సుభాష్, కళ్యాణ్ యాదవ్, సైదులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి



నవతెలంగాణ-మేడ్చల్

ఓ గుర్తు తెలియని మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన బుధవారం మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 10వ వార్డు రైల్వే కాలనీలో ఉన్న ఓ వెంచర్‌లో కుళ్ళిన మహిళ మృతదేహాన్ని గమనించిన స్థానికులు మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,క్లూస్ టీం బృందం మృతదేహాన్ని పరిశీలించి ఘటనా స్థలంలో ఉన్న ఆధారలను సేకరించి దర్యాప్తు ప్రారంభించారు. మహిళ వయసు సుమారు 45 ఏండ్లకు పైబడి ఉంటుందని పోలీసులు ప్రాథమిక దర్యాప్తులో తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించినట్టు సీఐ అద్దాని సత్యనారాయణ తెలిపారు. కాగా ఘటనపై కేసు నమోదు చేసుకొని మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నరేంద్రను స్ఫూర్తిగా తీసుకోవాలి

- సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వర్

నవతెలంగాణ-ఓయూ

ఓయూ పొలిటికల్ సైన్స్ విభాగంలో పీజీ చదువుతున్న పి . నరేంద్ర 2023 సివిల్స్ ఫలితాల లో 545 ర్యాంకు సాధించడం పట్ల ఓయూ సివిల్ సర్వీస్ అకాడమీ డైరెక్టర్ డాక్టర్ కొండా నాగేశ్వ ర్ అభినందనలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 200 కు పైగా విద్యార్థులు సివిల్స్‌లో ఉత్తమ ఫలితాలు సాధించటం హర్షించదగ్గ విషయ మన్నారు. ప్రణాళిక బద్ధమైన ప్రిపరేషన్ కొనసాగిస్తే సివిల్స్‌లో విజయం సాధించటం అంత పెద్ద కష్టం కాదని తెలిపారు. త్వరలోనే సివిల్స్ లో విజయం సాధించిన విద్యార్థులతో స్ఫూర్తి సభను నిర్వహిస్తామన్నారు. ఈ సంవత్సరం చాలా క్రమశిక్షణతో, ప్రణాళిక బద్ధంగా సివిల్స్ క్లాసులు నిర్వహిస్తున్నామని పదిమందికి తగ్గకుండా సివిల్స్‌లో విజయం సాధిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన రాష్ట్ర ప్రభుత్వ విద్య శాఖ అధికారులకు, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ , రిజిస్ట్రార్లకు డాక్టర్ కొండా ధన్యవాదాలు తెలియజేశారు.

నగరంలో 5,41,201 ఓట్లు తొలిగింపు

- స్థానికంగా లేకపోవడం, మృతి చెందిన వారి ఓట్లతోపాటు దొంగ ఓట్లగా గుర్తింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ నేతృత్వంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్‌లోని 15 అసెంబ్లీ నియోజక వర్గాల్లో మొత్తం 45,70,138 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 23,30,574 మంది పురుషులు, 22,39,240 మంది మహిళలు, 324 మంది థర్డ్ జండర్ ఉన్నారు. సర్వీస్ ఓటర్లు 402 మందికాగా, ఎన్నారై ఓటర్లు 846, పిడబ్ల్యుడి ఓటర్లు 22,995, 85 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 36,664 మందికాగా, 18-19 సంవత్సరాల వయస్సు గల ఓటర్లు 65,595 మంది ఉన్నారు. ఇదిలావుండగా నగరంలో దొంగ ఓట్లతోపాటు స్థానికంగా లేనివారి ఓట్లు, మృతి చెందిన వారి ఓట్లున్నాయంటూ గతంలో ఫిర్యాదులు అందిన విషయం తెలిసిందే. తదితర పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ క్షేత్రస్థాయిలో ఓటరు నమోదు తోపాటు వెరిఫికేషన్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల నిబంధనల మేరకు అన్ని కోణాల్లో పరిశీంచిన జీహెచ్ఎంసీ అధికారులు నగరంలో 5,41,201ను తొలిగించారు. వారిలో 47,141 మంది ఓటర్లు మృతి చెందినట్టు గుర్తించగా, 4,39,801 స్థానికంగా లేకపోవడంతోపాటు మరో చోట నివాసముంటున్నట్టు గుర్తించారు. అంతేకాకుండా పలు ప్రాంతాలల్లో ఒకే ఇంట్లో పెద్దమొత్తంలో ఓట్లు ఉన్నవిషయాన్ని గుర్తించిన అధికారులు 54,259 దొంగ ఓట్లుగా గుర్తించారు. ఇలా ఓటరు లిస్టు నుంచి మొత్తం 5,41,201 ఓటర్లను తొలిగించారు.

రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వీడియో కాన్ఫరెన్స్





- పాల్గొన్న హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. నేటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానున్న నేపథ్యంలో చేపట్టాల్సిన జాగ్రత్తలపై అన్ని జిల్లా కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీసీలో హైదరాబాద్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్, హైదరాబాద్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సికింద్రాబాద్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, జిల్లా ఎన్నికల అడిషనల్ అధికారి అలివేలు మంగతాయారు డీఆర్ఓ వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ విజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'కృష్ణప్రదీప్' నుంచి నలుగురికి యూపీఎస్సీ ర్యాంకులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన యూపీఎస్సీ పరీక్షల్లో ప్రిలిమ్స్, మెయిన్స్‌తో పాటు, ఇంటర్వ్యూలో కూడా నెగ్గి.. ర్యాంకులు సాధించిన వారిలో నలుగురు కృష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో శిక్షణ పొందినవారు ఉన్నారని ఆ సంస్థ చీఫ్ మెంటార్ డాక్టర్ సీహెచ్ భవానీశంకర్ తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ "షాహి దర్శిని (112), ధీరజ్ రెడ్డి (173), సమీక్ష ఝూ (362), నాగ సంతోష్ అనూష (818) తదితరులు మెయిన్స్, ఇంటర్వ్యూలకు పర్సనల్ మెంటార్ షిప్ కూడా తీసుకుని విజయం సాధించారు. కేపీఐఏఎస్‌గా ప్రసిద్ధి చెందిన ఈ అకాడమీ వారి ఢిల్లీ, హైదరాబాద్ బ్రాంచీల్లో కొన్ని వందల మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా శిక్షణ పొందారు. అనేక మందిని ఐఏఎస్, ఐపీఎస్, ఇతర సర్వీసులకు పంపడంలో 20 ఏండ్ల ప్రస్థానం గల కృష్ణ ప్రదీప్ కతకత్యులయ్యారు. ఢిల్లీలోని కేపీఐఏఎస్ శిక్షణ కేంద్రంలో దాదాపు 500 మంది వరకు ఇంటర్వ్యూలకు శిక్షణ పొందారు. 275 మార్కులున్న ఈ ఇంటర్వ్యూకు కృష్ణ ప్రదీప్‌తో పాటు చీఫ్ మెంటార్ డాక్టర్ భవానీశంకర్ వ్యక్తిగత పర్యవేక్షణలో శిక్షణ ఇచ్చారు. తెలుగు సంస్థ అయిన కృష్ణప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు జాతీయ స్థాయిలో రాణించడం గర్వించదగ్గ విషయం. మొదటి ర్యాంకర్ ఆదిత్య శ్రీవాస్తవను కృష్ణ ప్రదీప్ ప్రత్యేకంగా అభినందించి సన్మానించారు" అని తెలిపారు. ఉత్తమ ర్యాంకులు పొందిన వారందరినీ అభినందిస్తున్నట్టు చెప్పారు.

చిత్రకారుడు అంబాజీకి తెలుగు విశ్వవిద్యాలయం విశిష్ట పురస్కారం



నవతెలంగాణ-కల్చరల్

ప్రఖ్యాత చిత్రకారులు సివి అంబాజీకి తెలుగు విశ్వ విద్యాలయం విశిష్ట పురస్కారం ప్రకటించింది. తెలుగు విశ్వ విద్యాలయం 38వ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు బాచుపల్లి పరిపాలన భవన్ సమావేశ మందిరంలో ఉప కులపతి డాక్టర్ తంగెడ కిషన్ రావు అధ్యక్షత న సివి అంబాజీకి ఈ పురస్కారం అందజేస్తారు ప్రముఖ సాహితీవేత్త పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, కవి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, రిజిస్ట్రార్ భట్టు రమేష్ పాల్గొంటారు. పబ్లిక్ ఆర్ట్స్, మురల్స్, స్కెచ్ వర్క్ పెయింటింగ్స్ లో దక్షిణ భారత దేశంలో ప్రత్యేక గుర్తింపు పొందిన అంబాజీ ఈ పురస్కారం ప్రకటన పట్ల సంతో షం వ్యక్తం చేశారు. రవీంద్రభారతిలో తాను వేసిన కాళోజీ, దాశరధి చిత్రాలు, అసెంబ్లీలో నిలువెత్తు కొలువుతీరిన పివి.నరసింహారావు, ఆచార్య జయశంకర్ చిత్రాలు తాను రూపొందించినవేనని తెలిపారు. యాదాద్రి దశావతారాలు, లక్ష్మీ నరసింహుని పంచావతారాలు, తిరుపతి వెంగమాంబ అన్నదాన సత్రం, శ్రీశైలం, అహోబిలం, మహానంది, తిరుమల పంచాలయాల్లో తాను రూపొందించిన చిత్రాలు తనకెంతో తృప్తిని కలిగించాయని అంబాజీ వివరించారు.

నగరంలో చిరు జల్లులు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్‌లో ఎండలు దంచికొడుతున్న సంగతి తెలిసిందే. దాంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే బుధవారం నగరంలో వాతావరణం కాస్త చల్లగా మారింది. బుధవారం సాయంత్రం సమయంలో నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులు కురిశాయి. దాంతో నగరవాసులకు ఉపశమనం కలిగింది. ఉప్పల్, రామంతపూర్, హైటెకొసిటీ, కేపీహెచ్‌బీ తదితర ప్రాంతాల్లో వర్షం పడింది.

1POINT1™
BUSINESS PROCESS PARTNERS

టెక్నాలజీ-ఎనేబుల్డ్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్‌మెంట్ (బీపీఎం) సేవలలో ప్రముఖ ప్రొవైడర్ వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ లిమిటెడ్, అసెట్ మేనేజ్‌మెంట్ సెక్టార్‌లోని ప్రముఖ ఆటగాళ్లలో ఒకరితో కొత్త క్లయింట్-విజయాన్ని పొందినట్టు ప్రకటించింది. ఈ మేరకు బంజారాహిల్స్‌లో జరిగిన సమావేశంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... రాజోర్ (RazorPay),(చెల్లింపు సొల్యూషన్స్ ప్రొవైడర్)తో ఒప్పందం నిబంధనల ప్రకారం, వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్‌కు ఎండ్-టు-ఎండ్ మర్చంట్ ఆరిజినేషన్, సర్వీసింగ్ నిర్వహణ బాధ్యతలు అప్పగించబడ్డాయని అన్నారు. దాని కార్యాచరణ సామర్థ్యాన్ని 7 సీట్ల నుండి ఆకట్టుకునే 160+ సీట్లకు విస్తరించింది. ప్రారంభ ఒప్పందం నుండి ఈ విశేషమైన బహుళ-రెట్లు పెరుగుదల వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ సేవల సామర్థ్యాలు విశ్వసనీయతపై క్లయింట్ యొక్క విశ్వాసాన్ని సూచిస్తుందన్నారు. తమ ఒప్పందం నిబంధనల ప్రకారం, వన్ పాయింట్ వన్ సొల్యూషన్స్ ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ మ్యూచువల్ ఫండ్స్ (అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ)కి ఎస్ఐపీల యాక్టివేషన్ రెన్యూవల్స్ సేవలను అందిస్తుందనీ తెలిపారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

CELLECOR
EXPANDING POSSIBILITIES

ఎయిర్ కండీషనర్ రేంజ్‌ను ప్రారంభించిన సెల్లెకార్ గాడ్జెట్స్

నవతెలంగాణ - బంజారాహిల్స్

ఎలక్ట్రానిక్ వస్తువుల ల్యాండ్‌స్కేప్‌లో ఎమర్జింగ్ కన్స్యూమర్ డ్యూరబుల్స్ కంపెనీ సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్, ఎయిర్ కండీషనర్ రేంజ్‌ను ప్రారంభించినట్టు సెల్లెకార్ గాడ్జెట్స్ లిమిటెడ్ సంస్థ పేర్కొంది. సోమాజిగూడలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ... గత కొన్నేండ్లుగా, సెల్లెకోర్ మొబైల్‌లు, స్మార్ట్ టీవీలు, వాషింగ్ మెషీన్‌లు, కిచెన్ ఉపకరణాలు, స్మార్ట్ వేరబుల్స్ హియరబుల్స్ వంటి విభిన్న రకాల ఉత్పత్తులను అందించినట్టు పేర్కొన్నారు.కాగా ఇప్పుడు ఏసీలకు పెరుగుతున్న డిమాండ్‌లో దాని మూలాలనూ బలపరుస్తూ నగరాలకే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని బలంగా సమగ్ర సాంకేతిక పరిష్కారాన్ని అందించడంలో సెల్లెకార్ అంకితభావం ఎయిర్ కండీషనర్‌లను ఆవిష్కరించడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుందని తెలిపారు.

శోభాయాత్రలో పాల్గొనడం ఆనందంగా ఉంది

- ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ చైతన్య ఆనంద మహారాజ్



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

శ్రీరామనవమి శోభాయాత్ర బుధవారం నగరంలో ప్రశాంతంగా ముగిసింది. శోభాయాత్రకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉత్తర భారతదేశానికి చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ చై తన్య ఆనంద మహారాజ్ పురానాపూల్, బేగంబజార్ ఛత్రీల వద్ద భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.అయోధ్యలో రామాలయాన్ని నిర్మించడం సంతోషదాయకమన్నారు. రామాలయం ప్రారంభించడంతో ప్రజల్లో శ్రీరాముడిపై భక్తి మరింత పెరిగిందన్నారు. భక్తులు చేస్తున్న జై శ్రీరామ్ నినాదాలు వింటుంటే శ్రవణానం దంగా ఉందంటూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల్లోనే పరమ శివుడు కనిపిస్తాడని, తల్లిదండ్రులను స్వయంగా పూజిస్తే మానసిక ప్రశాంతత ఉంటుందన్నారు. హైదరాబాద్‌లో శోభాయాత్రలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. బీజేపీ హైదరాబాద్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ ఎక్కడైతే మహిళలు గౌరవించబడతారో.. అక్కడ దేవతలు నడయాడుతారని, ధర్మల రాజ్యం ఏ లుతుందన్నారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల పరిధిలో శ్రీరామనవమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి దానం నాగేందర్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయ రెడ్డి, జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెంకటేష్, ఆలయాలకు వచ్చి ఆశీర్వాదాలు తీసుకొని అన్నదానాల్లో భాగస్వాములు అయ్యారు. సాయిబాబా జన్మదిన వేడుకలు సైతం పలు ఆలయాల్లో ఘనంగా నిర్వహించి అన్నదానాలు చేశారు. రామనవమి సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని అన్ని ఆలయాల్లో భక్తులు కిటకిటలాడాయి. అయితే పలు చోట్ల మంచినీటి భోజనాల వ్యవస్థ వద్ద ఇబ్బందుల పాలయ్యారు. సరైన సదుపాయాలు కల్పించడంలో ఆలయ ధర్మకర్తలు నిర్వాహకులు విఫలమయ్యారు. భోజనాల వద్ద భారీ క్యూ లైన్ లో దర్శనాల వద్ద క్యూలైన్లో ఉండడంతో ఎండలోనే భక్తులు గంటల తరబడి వేచి ఉండే పరిస్థితి నెలకొంది.

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రశాంతంగా శ్రీ రాముని శోభాయాత్ర..







బిజినెస్

నాలుగేళ్లలో టెక్ పరిశ్రమలో 35% మంది మహిళ ఉద్యోగులు

- టీమ్‌లీజ్ డిజిటల్ అంచనా

న్యూఢిల్లీ : టెక్నాలజీ పరిశ్రమలో 2027 నాటికి మహిళా ఉద్యోగుల సంఖ్య 35 శాతానికి చేరొచ్చని టీమ్‌లీజ్ డిజిటల్ అంచనా వేసింది. ప్రస్తుతం 25 శాతం మంది మహిళా ఉద్యోగులున్నారని పేర్కొంది.. 'ఉమెన్ ఎట్ ది హార్ట్ ఆఫ్ ఇండియాస్ డిజిటల్ ఎవల్యూషన్' అనే శీర్షికతో ఆ సంస్థ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. ఈ నివేదిక భారతదేశంలోని మహిళా టెక్ వర్క్‌ఫోర్స్‌లోని వివిధ అంశాలను పరిశీలించింది. రాబోయే రోజుల్లో క్వాంటం కంప్యూటింగ్ సైంటిస్ట్, బ్లాక్‌చెయిన్ డెవలపర్, ఎఐ ఎథిక్స్ ఆఫీసర్, ఎఐ పరిశోధకుడు, సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్, 5జి టెక్నాలజీ స్పెషలిస్ట్, ఎడ్జ్ కంప్యూటింగ్ స్పెషలిస్ట్ వంటి సాంకేతిక విభాగాల్లో అధిక డిమాండ్ ఉంటుందని పేర్కొంది

భారీ విస్తరణపై ఎంజి మోటార్ దృష్టి

న్యూఢిల్లీ : తృతీయ, నాలుగో శ్రేణీ నగరాలపై కీలక దృష్టి కేంద్రీకరిస్తున్నట్లు ఎంజి మోటార్ ఇండియా తెలిపింది. 2025 మార్చి నాటికి 270 నగరాల్లో 520 టచ్‌పాయింట్లకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది. ఈ ఏడాది ముగింపు నాటికి కొత్తగా 100 టచ్ పాయింట్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించుకున్నామని ఎంజి మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతిందర్ సింగ్ బజ్వా తెలిపారు. ప్రతీ డీలర్‌షిప్‌లోనూ తమ అన్ని కొత్త మోడళ్లు ఉండేలా చూస్తామన్నారు. తమ తదుపరి జర్నీ ఎంజి 2.0 పట్ల చాలా ఆసక్తిగా ఉన్నామన్నారు. ప్రస్తుతం ఏడాదికి లక్ష యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉన్నామని.. దీన్ని 3 లక్షలకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. ఎంజి మోటార్ ఇటీవలే జెఎస్‌డబ్లును సంయుక్త భాగస్వామిగా ఎంచుకుంది.

మూడేళ్లలో రూ.1000 కోట్ల టర్నోవర్ లక్ష్యం

- ది స్లీప్ కో-ఫౌండర్ ప్రియాంక సలోట్ వెల్లడి



హైదరాబాద్ : పరుపుల స్టార్టప్ కంపెనీ, కంఫర్ట్ టెక్ బ్రాండ్ ది స్లీప్ 2025 మార్చి ముగింపు నాటికి తెలుగు రాష్ట్రాల్లో రెట్టింపు స్టోర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఆ సంస్థ 75వ నూతన అవుట్‌లెట్‌ను హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్‌లో ప్రారంభించింది. ఈ సందర్భంగా ది స్లీప్ కో-ఫౌండర్ ప్రియాంక సలోట్ మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో తమకు ప్రస్తుతం 12 స్టోర్లు ఉన్నాయన్నారు. ఏడాదిలో రెట్టింపు చేయాలని నిర్దేశించుకున్నామన్నారు. గతేడాది రూ.350 కోట్ల టర్నోవర్ సాధించామన్నారు. వచ్చే రెండు, మూడేళ్లలో రూ.1,000 కోట్ల రెవెన్యూ అంచనా వేస్తున్నామన్నారు. భారత్‌లో పరుపుల వ్యాపార మార్కెట్ రూ.16వేల కోట్లుగా ఉందని.. ఇందులో 6-7వేల కోట్లు సంఘటిత మార్కెట్ కలిగి ఉందన్నారు. కేవలం రెండు సంవత్సరాలలో ఆరు రెట్ల వృద్ధిని సాధించామన్నారు. 2024 చివరి నాటికి దేశవ్యాప్తంగా 150 పైగా స్టోర్‌లను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటి వరకు మూడు దఫాల్లో రూ.374 కోట్ల నిధులు సమీకరించామన్నారు.

ఇన్విగా హెల్త్‌కేర్ ఈక్విటీ ఫండ్ ఏర్పాటు

హైదరాబాద్ : ఆరోగ్య సంరక్షణను అందరికీ అందుబాటులో తేవడమే లక్ష్యంగా ఇన్విగా హెల్త్ కేర్ ప్రయివేటు కొత్తగా ఈక్విటీ ఫండ్‌ను ప్రారంభించినట్లు హెల్త్‌కేర్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ (హెచ్‌సిజి) వ్యవస్థాపకుడు డాక్టర్ అజయ్ కుమార్ తెలిపారు. వ్యవస్థాపకులకు మద్దతును అందించడానికి దాదాపుగా రూ.167 కోట్లు (20 మిలియన్ డాలర్లు) ఫండ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానవ శ్వాసకోశ వైరల్ వ్యాధుల కోసం వినూత్నరీకాంబినెంట్ వ్యాక్సిన్‌లను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించిన బయోటెక్ స్టార్టప్ మైన్‌వాక్స్‌లో తొలి పెట్టుబడి పెట్టినట్లు ప్రకటించారు.

మహీంద్రా నుంచి కొత్త బొలెరో నియో ప్లస్



న్యూఢిల్లీ : మహీంద్రా అండ్ మహీంద్రా భారత మార్కెట్లోకి కొత్త బొలెరో నియో ప్లస్ మోడల్‌ను విడుదల చేసింది. ఈ సీటర్ వాహన ధరల శ్రేణిని రూ.11.39 లక్షలుగా- రూ.12.49 లక్షలుగా నిర్ణయించింది. పాత మాడల్‌తో పోలిస్తే ఈ కొత్త వేరియంట్ ధర రూ.1.50 లక్షలు అధికంగా ఉంది.

ఇవి రంగంలోకి డైమ్లర్ ఇండియా



న్యూఢిల్లీ : ప్రముఖ వాణిజ్య వాహనాల కంపెనీ డైమ్లర్ ఇండియా విద్యుత్ రంగ వాహనాల విభాగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. రవాణా పరిష్కారాలను డీకార్బనైజ్ చేయడానికి దీర్ఘకాలిక సంసిద్ధత కోసం వ్యూహాలను సిద్ధం చేశామని తెలిపింది. ఆల్-ఎలక్ట్రిక్, నెక్స్ట్-జనరేషన్ 'ఇ-క్యాంటర్' తో బ్యాటరీ ఎలక్ట్రిక్ మార్కెట్‌లోకి ప్రవేస్తున్నట్లు వెల్లడించింది. రాబోయే 6 నుండి 12 నెలల్లో భారతదేశ మార్కెట్ లోకి 'ఇ-క్యాంటర్'ను విడుదల చేయనున్నట్లు డైమ్లర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ సత్యకాం ఆర్య తెలిపారు.

భారతదేశంలో విప్లవాత్మక బ్లాక్‌చెయిన్ ఎకోసిస్టమ్ ను ప్రారంభించిన సిఫ్డాఖ్

నవతెలంగాణ-హైదరాబాద్: కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారితమైన ఇన్నోవేటివ్ బ్లాక్‌చెయిన్ ఎకోసిస్టమ్, సిఫ్డాఖ్ , భారతదేశంలో తమ కార్యకలాపాలను ప్రారంభించినట్లు వెల్లడించింది. బ్లాక్‌చెయిన్ లేయర్ 1, నేటివ్ కాయిన్ , ఎక్స్ఛేంజి సేవలు, ఎంపిసి వాలెట్ , డెఫీ, ఎన్ఎఫ్టి , గేమింగ్ మరియు ఇతర ఉత్పత్తులలో ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్‌లను అందించే కొత్త-యుగం ఫిన్‌టెక్ కంపెనీ, సిఫ్డాఖ్. సిఫ్డాఖ్ యొక్క వినూత్న పరిష్కారాలు సాంప్రదాయ ఫ్రేమ్‌వర్క్‌లు మరియు బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ మధ్య అంతరాన్ని తగ్గిస్తాయి , వేగంగా అభివృద్ధి చెందుతున్న వెబ్ 3.0 ల్యాండ్‌స్కేప్‌లో వృద్ధి చెందడానికి వ్యాపారాలను శక్తివంతం చేస్తాయి. కేంద్రీకృత ప్రభుత్వం, వికేంద్రీకృత ఆర్థిక వ్యవస్థ మరియు వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమతుల్యతను ఇది నిర్ధారిస్తుంది. పారదర్శకత, భద్రత, వ్యాప్తి కి సిఫ్డాఖ్ ప్రాధాన్యత ఇస్తుంది.

రాబోయే మొనాకో ఇ-ప్రిక్స్‌లో కొత్త జెన్ 3 ఈవో రేస్ కార్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హైదరాబాద్: ఫార్ములా ఈ, ఎఫ్ఐఎ ఈరోజు తాము ఎక్కువగా ఎదురుచూస్తున్న జెన్3 ఈవో రేస్ కారును 2024 మొనాకో ఈ-ప్రిక్స్‌ను రూపొందించే ప్రత్యేక సాయంత్రం లాంచ్ సందర్భంగా ఏప్రిల్ 25వ తేదీ గురువారం ఆవిష్కరిస్తామని ప్రకటించాయి. ప్రస్తుత జెన్3 రేస్ కారు యొక్క పరిణామంగా ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, తేలికైన, అత్యంత శక్తివంతమైన సమర్థవంతమైన ఎలక్ట్రిక్ రేస్ కారు ఇప్పటివరకు తయారు చేయబడింది - ఆల్-ఎలక్ట్రిక్ ఛాంపియన్‌షిప్ పరిమితికి నెట్టబడే రేస్ కారుతో బార్‌ను మరింత పెంచడానికి సెట్ చేయబడింది. సిరీస్ ప్రపంచ స్థాయి డ్రైవర్ల ద్వారాసీజన్లు 11 12. జెన్ 3 ఈఓ మరింత నాటకీయ వీల్ టు వీల్ రేసింగ్‌ను అందించడానికి సిద్ధంగా ఉంది. ఫార్ములా ఈ మార్గదర్శక సాంకేతికత మరియు స్థిరమైన మోటార్‌స్పోర్ట్‌లో ఎఫ్ఐఎ పాత్రను హైలైట్ చేసే మెరుగైన పనితీరు లక్షణాలతో. జెన్ 3 ఈఓ ఆన్-ట్రాక్ చర్యలో దశల మార్పును అందించడానికి సిద్ధంగా ఉందని ఫార్ములా ఈ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జెఫ్ డాడ్స్ చెప్పారు.

బతికేదెట్టా..

- ప్రభుత్వంపై ప్రజల అవిశ్వాసం..జీవనోపాధిపై ఆందోళన
- 72 శాతం మంది ఆదాయాల్లో పతనం
- ధరలు పెరిగాయని 90 శాతం మంది వెల్లడి
- సీఎస్‌డీఎస్-లోక్‌నీతి ప్రీపోల్ సర్వే

పేదలు ఆదాయాలు రోజురోజుకూ పడిపోతున్నాయి. పెద్దల సంపద పడగలెత్తుతోంది. మోడీ సర్కార్ మాత్రం పేదలు దారిద్య్రరేఖకు ఎగువకు చేరుకుంటున్నారంటూ..గోదీ మీడియా, సర్కారు గణాంకాలు చూపుతూ ఓటు రాజకీయం చేస్తున్నాయి. వాస్తవానికి బడుగుల బతుకుల్లో ఆదాయాలు దిగజారాయి. దీనికి తోడు నిత్యావసరాల ధరలకు తోడు ఇతర ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. ఈ విషయాలు సీఎస్‌డీఎస్-లోక్‌నీతి ప్రీపోల్ సర్వేలో వెల్లడయ్యాయి.

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా మెజారిటీ ప్రజలు తమ జీవనోపాధిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు మూడింట ఒక వంతు మంది నిరాశాలో ఉన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఈ ఏడాది మార్చిలో వెల్లడించిన వినియోగదారుల విశ్వాస సర్వేపై సీఎస్‌డీఎస్-లోక్‌నీతి ప్రీపోల్ సర్వే విశ్లేషణ నిర్వహించింది. ప్రస్తుతం హెచ్చు ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, ఆదాయాలు పడిపోవడం ప్రధాన సవాళ్లుగా ఉన్నాయి. ఇవి సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏకు ఎదురుగాలిగా నిలువనున్నాయి. ఈ ప్రీపోల్ సర్వేలో 32 శాతం మంది పెరుగుతున్న నిరుద్యోగంపై ఆందోళన వ్యక్తం చేశారు. నిరుద్యోగం కారణంగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి మూడింట ఒక్క వంతు మంది ఆసక్తి చూపడం లేదు.

ఆర్‌బీఐ ఇటీవల (మార్చి 2 నుంచి 8వ తేదీల మధ్య)19 నగరాల్లో నిర్వహించిన సర్వేలో 6,083 మంది అభిప్రాయాలను సేకరించింది. ఈ సర్వేలోనూ నిరుద్యోగం, ధరలు, ఆదాయాల తగ్గుదలపై ఆందోళనలు వ్యక్తం అయ్యాయి. ఆర్‌బీఐ సర్వే ప్రకారం.. ఏడాది క్రితంతో పోల్చితే ఉపాధి అవకాశాలు పెరిగాయని.. అయినప్పటికీ 38 శాతం మంది నిరుద్యోగం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. కరోనా ముందు నాటి స్థాయికి అవకాశాలు చేరుతున్నాయని పేర్కొన్నారు.

ఏడాది క్రితంతో పోల్చితే ఆదాయాలు చాలా తక్కువగా ఉన్నాయని 22 శాతం మంది పేర్కొన్నారు. ఇంతక్రితం 2014-15 నాటి సర్వేతో పోల్చితే 10 శాతం అదనం ప్రతికూలత పెరిగింది. 27 శాతం మంది ఆదాయాలు పెరగ్గా.. 50 శాతం మంది ఆదాయాలు అలాగే ఉన్నాయి. ప్రతీ ఏడాది పెరుగుతున్న వస్తు ధరలు భారం అవుతున్నాయి.



ఆర్‌బీఐ సర్వే ప్రకారం.. ఏడాది క్రితంతో పోల్చితే ధరలు పెరిగాయని 90 శాతం మంది ఆందోళన వ్యక్తం చేశారు. ధరలు అలాగే ఉన్నాయని 9 శాతం మంది, తగ్గాయని ఒక్క శాతం మంది ఆర్‌బీఐ సర్వేలో పేర్కొన్నారు. ఏడాది క్రితం ఆర్థిక వ్యవస్థ పేలవంగా ఉండగా.. ఇటీవల కొంత మెరుగు పడిందని తెలిపింది. ఆర్థిక వ్యవస్థ పట్ల ప్రజల్లో ఇప్పటికీ 2015-16 నాటి స్థాయికి విశ్వాసం చేరలేదు. ఏడాది క్రితంతో పోల్చితే ఆర్థిక వ్యవస్థ బాగోలేదని 36 శాతం మంది పేర్కొన్నారు.

మావోయిస్టులను వదలం

- రక్షణ ప్రాంతాలు లేకుండా చేస్తాం
- భారీ ఎన్‌కౌంటర్‌కు కొద్దిరోజుల ముందు ఇంటర్వ్యూలో బస్తర్ ఐజి

దండకారణ్యంలో 29 మంది మావోయిస్టులను బలిగొన్న కాంకర్ ఘటన కలకలం రేపింది. భద్రతా దళాల కాల్పుల్లో ఇంతపెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందడం చర్చనీయాంశంగా మారింది. ఈ సంఘటనకు కొద్దిరోజుల ముందు ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మావోయిస్టులను వదలేది లేదని, దండకారణ్యంలో వారికున్న కొద్దిపాటి రక్షణ ప్రాంతాలను (సేఫ్ పాకెట్స్)ను లేకుండా చేస్తామని బస్తర్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి.సుందర్‌రాజ్ చెప్పారు. పదకొండేళ్ల పాటు మావోయిస్టు ప్రభావ ప్రాంతాల్లోనే వివిధ హోదాల్లో పనిచేసిన ఆయన చెప్పిన విషయాలు క్లుప్తంగా:



ప్ర: ఎన్నికల ముందు ఎటువంటి భద్రతా చర్యలు తీసుకుంటున్నారు?

జ: బస్తర్‌లో 60 వేల మంది భద్రతా సిబ్బంది ప్రస్తుతం విధుల్లో ఉన్నారు. వీరిలో మా ప్రత్యేక బృందాలతో పాటు, ఎన్నికల కమిషన్ పంపిన అదనపు బలగాల సిబ్బంది కూడా ఉన్నారు.

ప్ర: అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఐఇడి పేలుళ్లలో ఇద్దరు భద్రతా సిబ్బంది మరణించారు. ఈ సారి అటువంటి సంఘటనలు జరగకుండా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

జ: ఐఇడిలు పెద్ద ముప్పుగా మారాయి. నిజానికి అవి మాకు సవాల్ విసురుతున్నాయి. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మందుపాతరలను నిర్వీర్యం చేసే చర్యలను పెద్దఎత్తున చేపట్టాం. వీటిని కొనసాగిస్తాం. ఇప్పటివరకు 55 మందుపాతరలు దొరికాయి. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఇద్దరు భద్రతా సిబ్బంది చనిపోయింది నిజం. కానీ, గతంతో పోలిస్తే ఇటువంటి సంఘటనల్లో ప్రాణనష్టం కనిష్టస్థాయికి చేరింది.

ప్ర: మావోయిస్టులను అదుపు చేయడానికి ఎటువంటి వ్యూహాలను అమలు చేస్తున్నారు?

జ: మేం బహుముఖ విధానాలతో పనిచేస్తున్నాం. ప్రధానంగా మావోయిస్టుల కార్యక్రమాలను అదుపుచేయడంపై దృష్టి పెడుతున్నాం. అంతర్‌రాష్ట్ర కార్యకలాపాలపై నియంత్రణ సాధిస్తున్నాం. అదే సమయంలో మారుమూల ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నాం. రోడ్లు, వంతెనలు, మొబైల్ నెట్ వర్క్‌తో ఈ ప్రాంతాన్ని అనుసంధానం చేస్తున్నాం. దీనివల్ల ఇక్కడి ప్రజల మనస్సుల్లోంచి తాము ఒంటరి వాళ్లమన్న భావనను తుడిచివేస్తున్నాం.

ప్ర: గత ఏడాది (24) కాల్చివేయబడ్డ మావోయిస్టుల కంటే ఈ ఏడాది ఇప్పటికే (50) ఎక్కువమంది మావోయిస్టులు మరణించారు. (కాంకర్ ఘటన జరగలేదు) దీని ప్రభావం ఎన్నికల వేళ ఉండదా?

జ: మావోయిస్టు క్యాడర్ అంతరించి పోతున్నప్పటికీ, మాకు నష్టం కలిగించే వారి శక్తి, సామర్థ్యాలను తక్కువగా అంచనా వేయడం లేదు. మందుపాతరల రూపంలో ముప్పు పొంచే ఉంది, అవసరమైన చర్యలు తీసుకుంటూనే ఉన్నాం.

ప్ర: ఇటీవల జరిగిన సంఘటనలను బూటకపు ఎన్‌కౌంటర్లని కుటుంబ సభ్యులు ఆరోపించారు...?

జ: స్థానిక ప్రజలను తప్పుదోవ పట్టించడానికి, భద్రతా బలగాలు తప్పు చేశాయన్న భావనను సృష్టించడానికి మావోయిస్టులు ఈ తరహా ప్రచారం చేస్తారు.

ప్ర: బస్తర్ ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం ఎలా ఉంది?

జ: బీజాపూర్, సుక్మా.కంకేర్‌లో వారికి కొన్ని స్థావరాలు ఉన్నాయి. అక్కడ మేం కూడా స్థిరంగా ఉన్నాం. అబుజ్‌మద్ వంటి కొన్ని ప్రాంతాల్లో సమస్య ఉంది. బీజాపూర్‌లోని నేషనల్ పార్కు సురక్షిత రవాణా మార్గంగా ఉంది. బీజాపూర్, సుక్మా వద్ద సరిహద్దుల్లోనూ ఈ తరహా ప్రాంతం ఉంది. ఇవి సీనియర్ మావోయిస్టులకు రక్షణ ప్రాంతాలుగా మారాయి. వీటిని వారు సమర్థవంతంగా వినియోగించుకుంటున్నారు. అక్కడ నుండి రాకపోకలు సాగిస్తున్నారు. ఇలా రక్షణ పొందుతున్న మావోయిస్టులను ఎవరినీ వదలం. రక్షణ ప్రాంతాలు (సేఫ్ ప్యాకెట్లు)ను పూర్తిగా నిర్మూలిస్తాం.

ప్ర: 11 సంవత్సరాలు మీరు మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాల్లోనే పనిచేశారు. మీ పరిశీలన ఏమిటి?

జ: నేను 2005-2006లో అవిభక్త బస్తర్‌లో ఎస్‌పిగా మొదట విధుల్లో చేరాను. 2004 నుండి 2014 వరకు మావోయిస్టుల కార్యక్రమాలు ఉధృతంగా సాగాయి. భద్రతా సిబ్బందితోపాటు, సామాన్య ప్రజలు కూడా ఈ కాలంలో పెద్ద ఎత్తున మరణించారు. అప్పుడు మా బలం కేవలం 25వేల మంది మాత్రమే. ఇప్పుడు దాదాపుగా లక్షమందిమి ఉన్నాము. సాంకేతిక అంశాల్లో స్పష్టమైన పైచేయి సాధించాం. జవాన్లకు జంగిల్ వార్‌ఫేర్‌లో శిక్షణ ఇచ్చాం. మొదట్లో కొంత సైద్ధాంతిక భావజాలంతో పనిచేసిన మావోయిస్టులు ఆ తరువాత ఎటువంటి భావజాలం లేకుండా పోయారు.

పదేండ్లలో నోటి ఆరోగ్యానికి కేటాయించిన నిధులెన్ని?

- వివరాలు లేవంటూ చేతెలెత్తేసిన కేంద్ర ఆరోగ్యశాఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



కేంద్రంలోని బీజేపీ సర్కారు గత పదేండ్లుగా ఆరోగ్య రంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందనే విమర్శలను ఎదుర్కొంటున్నది. ప్రజారోగ్య రంగానికి నిధుల కేటాయింపులు తగ్గిస్తుండటంతో అనివార్యంగా ప్రజలు ప్రయివేటు వైద్యం వైపు నెట్టబడుతున్నారు. దీనికి తోడు గత పదేండ్లలో అమలు చేసిన కార్యక్రమాలు, తీసుకున్న చర్యల గురించి అడిగితే చెప్పలేని పరిస్థితిలో కేంద్రంలోని ఆరోగ్యశాఖ ఉంది. ఆల్ ఇండియా డెంటల్ స్టూడెంట్స్ అండ్ డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ నోటి ఆరోగ్యానికి సంబంధించి జాతీయ స్థాయిలో 2014 నుంచి 2024 వరకు పదేండ్ల పాటు కేటాయించిన నిధులెన్ని? అంటూ సమాచార హక్కు చట్టం కింద వివరాలను కోరింది. నోటి ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు, నోటికి సంబంధించిన రోగాల నివారణకు చేపట్టిన కార్యక్రమాలను తెలపాలని ఈ ఏడాది మార్చి 5న ఆ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహ్మద్ మంజూర్ కోరారు. దంత ఆరోగ్యంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పన, శిక్షణ, పరిశోధన, ప్రభుత్వ ఉద్యోగాల కల్పనతో పాటు అసోసియేషన్ అడిగిన వివరాలేవి అందుబాటులో లేవంటూ ఆరోగ్యశాఖ చేతులెత్తేసింది.

పారదర్శకత, జవాబుదారీతనమేది?

డాక్టర్ మహ్మద్ మంజూర్

కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వివరాల్లేవంటూ ఇచ్చిన సమాధానం పట్ల ఆల్ ఇండియా డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మహ్మద్ మంజూర్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డేటా లేదని చెప్పడం పేద ప్రజల నోటి ఆరోగ్యం పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నదని తెలిపారు. ప్రభుత్వ సంస్థలు పారదర్శకత, జవాబుదారీతనాన్ని పాటించకపోవడం ఆమోదనీయం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఖమ్మం బీఆర్ఎస్ సమన్వయకర్తలు వీరే

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఖమ్మం పార్లమెంటుకు సంబంధించి అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ సమన్వయకర్తలను నియమించింది. ఈ మేరకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఒక ప్రకటన చేశారు. ఎమ్మెల్సీ తాతా మధు (పాలేరు), డీసీసీబీ మాజీ చైర్మెన్ కురాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు తాళ్ళూరి జీవన్ (వైరా) , మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు (మధిర), సీనియర్ నాయకులు ఉప్పలపాటి వెంకట రమణ (కొత్తగూడెం), సీనియర్ నాయకులు బీరెడ్డి నాగచంద్ర రెడ్డి (సత్తుపల్లి), సీనియర్ నాయకులు కోనేరు చిన్ని (అశ్వారావుపేట) సమన్వయకర్తలుగా నియమితులయ్యారు.

రైతుల కీలక సమస్యలను ప్రస్తావించడంలో బీజేపీ మ్యానిఫెస్టో విఫలం

- ఎఐకెఎస్ విమర్శ

న్యూఢిల్లీ : దేశ రైతాంగం ఎదుర్కొంటున్న కీలక సమస్యలను ప్రస్తావించడంలో బీజేపీ 2024 ఎన్నికల మ్యానిఫెస్టో విఫలమైందని ఎఐకెఎస్ విమర్శించింది. దేశంలోని యావత్తు రైతులు, వ్యవసాయ కార్మికులను బిజెపి మేనిఫెస్టో ప్రత్యక్షంగా అవమానించిందని ఎఐకెఎస్ పేర్కొంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) అమలు, పంట సేకరణ, రైతు ఆత్మహత్యలు, రుణమాఫీ వంటి కీలకమైన అంశాలను మేనిఫెస్టో 2024లో ప్రస్తావించలేదని పేర్కొంది. నిజానికి 2014, 2019 మేనిఫెస్టోల్లో చేసిన పాత వాగ్దానాలనే తాజా మేనిఫెస్టోలో బిజెపి చేసిందని, అంటే పాత హామీలను అమలు చేయలేదని బీజేపీ స్పష్టంగా అంగీకరించినట్లుయిందని ఎఐకెఎస్ తెలిపింది. దేశంలో తీవ్రంగా ఉన్న వ్యవసాయ సంక్షోభం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి బీజేపీ శాయశక్తులా కృషి చేసిందని ఎఐకెఎస్ ఎద్దేవా చేసింది.

ఎప్పటికప్పుడు ఎంఎస్‌పిని పెంచుతామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా.. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, వ్యవసాయ వ్యయాలను బిజెపి పరిగణనలోకి తీసుకోలేదని ఎఐకెఎస్ ఆరోపించింది. 2014 నుంచి 2022 వరకూ 1,00,474 మంది అన్నదాతలు, 3,12,214 మంది రోజువారీ వేతన కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అయినా వీరి కుటుంబాలకు 2014 మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా ఎలాంటి రుణ మాఫీ కానీ, ఆర్థిక సాయం కానీ చేయలేదని ఎఐకెఎస్ విమర్శించింది. అయితే 2014-15 నుంచి 2022-23 వరకూ కార్పొరేట్ సంస్థలకు రూ. 14.55 లక్షల కోట్లను మోడీ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని ఎఐకెఎస్ గుర్తు చేసింది. 2024 బిజెపి మేనిఫెస్టోను దేశంలోని రైతులు, వ్యవసాయ కార్మికులకు బహిరంగ సవాలుగా ఎఐకెఎస్ అభివర్ణించింది. వ్యవసాయ సమస్యల నుంచి తప్పించుకున్న బిజెపికి వ్యతిరేకంగా ప్రచారం చేయాలని రైతులు, వ్యవసాయ కార్మికులు, గ్రామీణ ఓటర్లకు ఎఐకెఎస్ విజ్ఞప్తి చేసింది.

సోషలిజమే మన ఊపిరి !

హవానా : 'మనలో చివరి ఊపిరి వున్నంతవరకూ మన జాతీయ పతాకాన్ని కాపాడుకుందాం' పార్టీ కార్యకర్తగా మన మాతృభూమికి, విప్లవానికి అంకితమవుతూ, ప్రజల పట్ల నిబద్ధతతో వుందాం. నిజమైన క్యూబన్ విప్లవ వీరుల మనో నిశ్చయమిదేనని అంతర్జాతీయ యోధుడు, రిజర్వ్ కెప్టెన్ పాస్టర్ కాంటెరో ఎచజబల్ వ్యాఖ్యానించారు. క్యూబా విప్లవ సోషలిస్టు స్వభావ ప్రకటన 63వ వార్షికోత్సవం సందర్భంగా నాటి పోరాట యోధులను స్మరించుకుంటూ మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

1961 ఏప్రిల్ 15న క్యూబా వైమానిక బలగాలపై అమెరికా జరిపిన దాడుల్లో మరణించిన వారి అంత్యక్రియల సందర్భంగా 16వ తేదీన హవానాలోని వదాడో జిల్లాలో జరిగిన కార్యక్రమంలో కమాండర్ ఇన్ చీఫ్ ఫైడెల్ కాస్ట్రో రజ్ మాట్లాడిన మాటలు ఈనాటికీ ప్రతిధ్వనిస్తూనే వున్నాయి. 'ఇలాంటి వీరులున్నందువల్లే లాటిన్ అమెరికా ప్రజలు స్వేచ్ఛగా వున్నారు, క్యూబా ప్రయాణంలో ఇదొక అత్యున్నతమైన రోజని' ఆయన వ్యాఖ్యానించారు. ప్రజల కోసం ప్రజలు చేపట్టిన సామ్యవాద, ప్రజాస్వామ్య విప్లవమిదని వ్యాఖ్యానించారు.

దేశ అధ్యక్షుడు, క్యూబా కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ ఫస్ట్ కార్యదర్శి మిగ్వెల్ డియాజ్ కానెల్, హవానా ప్రావిన్షియల్ కమిటీ ఫస్ట్ కార్యదర్శి లివాన్ ఇజెక్విర్డో అలోన్సోలు అధ్యక్షత వహించిన ఈ సంస్మరణ కార్యక్రమంలో పాస్టర్ కాంటెరో మాట్లాడుతూ, దాడులు జరుగుతున్న ఆనాటి రోజుల్లో కష్టాలు, ఇబ్బందుల మధ్యనే ప్రజలు అత్యున్నత నైతిక విలువలతో ఎదిగారని కొనియాడారు. హవానా పిసిసి ఫస్ట్ సెక్రటరీ అలోన్సో మాట్లాడుతూ, సామాజిక, ఆర్థికాంశాలకు సంబంధించి విప్లవం క్లిష్టమైన సమయాన్ని ఎదుర్కొంటున్న తరుణంలో మనం ఈనాడు ఈ వార్షికోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అత్యంత పవిత్రమైన మన ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి క్రూరంగా, సాంప్రదాయేతర పద్ధతుల్లో యుద్ధం జరుగుతోందన్నారు. చివరగా లాంగ్ లివ్ ఫ్రీ క్యూబా అంటూ క్యూబా అధ్యక్షుని నినాదాలతో సభ ముగిసింది.

హామీలు నెరవేర్చడంలో మోడీ విఫలం: జి.రామకృష్ణన్

చెన్నై : ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విఫలమయ్యారని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు జి రామకృష్ణన్ విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో చెన్నై సెంట్రల్ స్థానం నుంచి పోటీ చేస్తున్న డిఎంకె అభ్యర్థి దయానిధి మారన్‌కు మద్దతుగా బుధవారం ధర్మపురం కాలనీలో ఇంటింటి ప్రచారంలో రామకృష్ణన్ పాల్గొన్నారు. గత ఎన్నికల్లో మోడీ ప్రతీ ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు, నాణ్యమైన విద్య, ధరల తగ్గింపు వంటి అనేక హామీలు ఇచ్చారని రామకృష్ణన్ గుర్తు చేశారు. మోడీ హామీ ప్రకారం గత ఐదేళ్లల్లో 20 కోట్ల ఉద్యోగాలు కల్పించాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా ఆరు కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారని విమర్శించారు. అలాగే ఎన్నికల బాండ్ల గురించి మాట్లాడుతూ నల్లధనాన్ని తెల్లధనంగా మార్చుకోవడానికి వాటిని వినియోగించుకున్నారని విమర్శించారు. ఈ ఇంటింటి ప్రచారంలో అభ్యర్థి మారన్, సిపిఎం, కాంగ్రెస్, విసెకె కార్యకర్తలు, మద్దతుదారులు పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో 12 వీధుల్లోని సుమారు 1,500 కంటే ఎక్కువ ఇళ్లల్లో ప్రచారం నిర్వహించారు.

దేశాన్ని నిర్బంధ శిబిరంగా మార్చిన బీజేపీ : మమత

సిల్చార్, (అస్సాం) : బీజేపీ యావత్ దేశాన్ని నిర్బంధ శిబిరంగా మార్చిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బుధవారం విమర్శించారు. ఇలాంటి ప్రమాదకరమైన ఎన్నికలను తన జీవితంలో ఎన్నడూ చూడలేదని వ్యాఖ్యానించారు. కేంద్రంలో ప్రతిపక్ష ఇండియా బ్లాక్ ప్రభుతాన్ని ఏర్పాటు చేస్తే పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ), జాతీయ పౌరుల పట్టిక (ఎన్ఆర్‌సి), ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి)లను రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. వివక్షాపూరిత చట్టాలన్నింటినీ రద్దు చేస్తామన్నారు. అస్సాంలో పోటీ చేస్తున్న నలుగురు తృణమూల్ అభ్యర్థులకు మద్దతుగా ఇక్కడ ఎన్నికల ర్యాలీలో మాట్లాడారు. మూడోసారి కూడా ప్రధాని మోడీ అధికారంలోకి వస్తే ఇక ప్రజాస్వామ్యం, ఎన్నికలు వుండవని అన్నారు. అన్ని మతాలను తృణమూల్ ప్రేమిస్తుందని, మతం ప్రాతిపదికన ప్రజలను విభజించాలని కోరుకోదని చెప్పారు. అస్సాంలో తృణమూల్ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 2026లో అస్సాంలో 126 సీట్లకు తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు.

ఎక్స్‌ను వారంలో పునరుద్ధరించండి

- పాక్ ప్రభుత్వానికి సింధ్ హైకోర్టు ఆదేశాలు

కరాచీ : సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ (గతంలో ట్విటర్)పై సస్పెన్షన్‌ను ఉపసంహరించుకోవాలని, వారంలోగా పునరుద్ధరించాలని పాకిస్థాన్ హోం మంత్రిత్వ శాఖను సింధ్ హైకోర్టు బుధవారం ఆదేశించింది. ఎక్స్‌పై నిషేధానికి వ్యతిరేకంగా దాఖలైన అనేక పిటీషన్లను హైకోర్టు విచారించింది. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అఖీల్ అహ్మద్ అబ్బాసీ 'ఎక్స్‌ను మూసివేయడం ద్వారా మీరు (హోం శాఖ) ఏం సాధించారు. ప్రపంచం మనల్ని చూసి నవ్వుతోంది' అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు పంపిన పంపిన నివేదికలపై చర్యలు తీసుకునే అధికారాన్ని చట్టం హోం శాఖకు ఇవ్వలేదని ఈ సందర్భంగా న్యాయమూర్తి స్పష్టం చేశారు. జాతీయ భద్రతా బెదిరింపులను సాకుగా చూపుతూ పాకిస్థాన్‌లో ఎక్స్‌పై ఫిబ్రవరిలో నిషేధం విధించారు. హోం శాఖ, ఇంటెలిజెన్స్ ఏజెన్సీల నుంచి మార్గదర్శకాల మేరకు ఎక్స్‌పై నిషేధం విధించినట్లు గత నెలలో కోర్టుకు పాకిస్థాన్ టెలికమ్యూనికేషన్స్ అథారిటీ (పిటిఎ) వెల్లడించింది.

రేవంత్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్‌ది డూప్‌ఫైట్

- సర్వేలన్నీ మాకే అనుకూలం : డాక్టర్ కె.లక్ష్మణ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి, కేసీఆర్, కేటీఆర్‌ల మధ్య డూప్‌ఫైట్ నడుస్తున్నదని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. రాష్ట్ర ప్రజలు ఆ పార్టీల తీరును గమనిస్తున్నారనీ, తెలంగాణలో సైలెంట్ ఓటింగ్‌తో బీజేపీకి అధిక ఎంపీ స్థానాలు రాబోతున్నాయని చెప్పారు. తెలంగాణలో బీజేపీని ఓడగొట్టేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, కమ్యూనిస్టులు ఏకం అయ్యారన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ సాకుతో శ్రీరామనవమిని కాంగ్రెస్ పార్టీ రాజకీయ కోణంలో చూసిందని విమర్శించారు. సర్వేలన్నీ తమ పార్టీ వైపే ఉన్నాయనీ, కాంగ్రెస్ ముక్త్ భారత్ సాధ్యం కాబోతున్నదని చెప్పారు.

12 రాష్ట్రాల్లో కాంగ్రెస్ కు ఒక్క సీటు కూడా గెలవలేని పరిస్థితి ఉందన్నారు. కూటమిలో పార్టీలు కూడా కాంగ్రెస్‌ను నమ్మే పరిస్థితి లేదనీ, పంజాబ్, కేరళ, వెస్ట్ బెంగాల్, తమిళనాడులో ఇండియా కూటమిలోని పార్టీలు కాంగ్రెస్‌ను పట్టించుకోవడం లేదని చెప్పారు. దేశం మొత్తం మీద కూడా కాంగ్రెస్‌కు 40 సీట్లు రావని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ నేతల మధ్య ఆధిపత్యపోరుతో సీఎం రేవంత్‌రెడ్డి అభద్రతాభావంలోకి కూరుకుపోయారన్నారు. బీఆర్ఎస్-బీజేపీ ఒప్పందం వల్లనే కవితను అరెస్టు చేయడం లేదని అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేశారనీ, ఇప్పుడేమో ఆమె బెయిల్ కోసం బీజేపీ-బీఆర్ఎస్ కలిసి పనిచేస్తున్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. కిషన్‌రెడ్డి ఈనెల 19న నామినేషన్ దాఖలు చేస్తారనీ, ఆ కార్యక్రమానికి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.

నవమి సందర్భంగా ప్రత్యేక పూజ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీతారామ కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర గవర్నర్ సీ.పీ.రాధాకృష్ణన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో నిర్వహించిన పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. దేశం, రాష్ట్రం ప్రగతిని సాధించాలనీ, ప్రతి ఒక్కరికీ శుభం కలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ సతీమణి శ్రీమతి సుమతి రాధాకృష్ణన్, గవర్నర్ ముఖ్య కార్యదర్శి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.